


PRGI NO: TGTEL/25/A5314

అర్జున్

# సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య




మంచిర్యాల | హైదరాబాద్ | రంగారెడ్డి | epaper.arjun saamaacharam.com | మంగళవారం 22, సెప్టెంబర్ 2026 | సంపుటి :1 సంచిక : 247 | పేజీలు : 8 , వెల.2.00

### హౌతీలపై దాడికి అమెరికా రెడీ..

## చివరి నిమిషంలో ట్రంప్ యూటర్న్..

యెమెన్‌కు చెందిన హౌతీల దాడులతో సౌదీ అరేబియా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సహాయం కోరారు. హౌతీలపై సైనిక చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ట్రంప్ కూడా అంగీకరించారు. బాంబులు కూడా లోడ్ చేసి సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మనసు మార్చుకున్నట్టు సమాచారం. సౌదీకి, అంతర్జాతీయ నౌకాయానానికి సమస్యగా మారింది.



2

### కేసీఆర్ చారిత్రక

# నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి



**కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు**

**వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు**

**జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన**

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు.

### వందేమాతరంపై కర్ణాటక

## అసెంబ్లీలో మళ్లీ రగడ

2



### ఢిల్లీ సెషన్స్ కోర్టులో

## సోనియా గాంధీకి చుక్కెదురు

ఇంటర్నెట్ డెస్క్:

ఢిల్లీ సెషన్స్ కోర్టులో సోనియా గాంధీకి చుక్కెదురైంది. ఆమె ఓటరు నమోదు వివాదంలో ఢిల్లీ సెషన్స్ కోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పౌరసత్వానికి ముందే ఓటరు జాబితాలో ఆమె పేరు ఉందన్న ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ తిరస్కరణ ఉత్తర్వులను రద్దు చేసింది.



### హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై

## నిమజ్జనాన్ని నిషేధించడం దారుణం: బండి సంజయ్



2

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాన్ని నిషేధించడం దారుణమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధుల అరెస్ట్ దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులను అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు.



2

**దానం నాగేందర్ అనర్హత**

## పిటిషన్‌పై బుధవారం సుప్రీంలో విచారణ

### జూరాల ఆయకట్టు రైతాంగానికి

## నీటిని విడుదల చేయాలి: డీకే అరుణ



2

కాంగ్రెస్ ప్రభుత్వంపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు(సోమవారం) మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతాంగం నీటి కోసం అల్లాడుతుంటే.. ఎండాకాలం బూచి చూపడం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాలలో ఇప్పటికీ నీరు సమృద్ధి గానే ఉందని తెలిపారు.

### ప్రజా ఉద్యమాల్లో కొండా

## లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది: కేటీఆర్

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. కొండా బాపూజీ ఇంట్లోనే టీఆర్ఎస్ పుట్టిందని గుర్తుచేశారు.

2



### పదేళ్ల పాలనలో కేసీఆర్

## కుటుంబం అడ్డగోలుగా దోచుకుంది: రమ్యా రావు

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై టీపీసీసీ సీనియర్ నేత రమ్యారావు మండిపడ్డారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం.

2



# కేసీఆర్ చారిత్రక నిర్లక్ష్యంతోనే నీటి ఎద్దడి: జూపల్లి కృష్ణారావు

**కేసీఆర్ హయాంలో ఆంధ్ర ప్రాజెక్టులకు మేలు**

**వైఎస్సార్ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని మండిపాటు**

**జూరాల వద్ద రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్ల 5.50 లక్షల ఎకరాలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన**



హైదరాబాద్, అర్జున్ సమాచారమ్ ప్రతినిధి

గత బీఆర్ఎస్ ప్రభుత్వ అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యపూరిత విధానాల వల్లే నేడు రాష్ట్రంలో నీటి నిల్వలు తగ్గి రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి దాపురించిందని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అసెంబ్లీ ప్రాంగణంలోని మీడియా సెంటర్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన... కేసీఆర్ హయాంలో కృష్ణా జలాల్లో తెలంగాణ వాటాను కేవలం 30 శాతానికే పరిమితం చేసి ఆంధ్రా ప్రాజెక్టులకు లబ్ధి చేకూర్చారని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పోరాడి ఆ వాటాను 43 శాతానికి పెంచుకున్నామని స్పష్టం చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన కల్వకుర్తి, భీమా, నెట్టంపాడు ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే పాలమూరు తీవ్రంగా నష్టపోయిందన్నారు. రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసిన కేసీఆర్ పాలమూరు జిల్లాలో రిజర్వాయర్లను ఎందుకు నిర్మించలేదని ప్రశ్నించారు. గట్టు వద్ద 20 టీఎంసీల రిజర్వాయర్ కడతానని చెప్పిన కేసీఆర్ ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదని విమర్శించారు. జూరాల వద్ద అదనపు రిజర్వాయర్ నిర్మించకపోవడం వల్లే ఈనాడు 5.50 లక్షల ఎకరాల ఆయకట్టు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ఈ నీటి ఎద్దడిని నివారించేందుకు 15 టీఎంసీల గూడెందొడ్డి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణానికి జీవో జారీ చేయడమే కాకుండా, రికార్డు స్థాయిలో 19,543 మెగావాట్ల విద్యుత్ డిమాండ్‌ను తట్టుకుంటూ సరఫరా వ్యవస్థను కాపాడుతోందని వెల్లడించారు. ఎల్ నినో కరవు పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి రూ.20 వేల కోట్ల నిధులు, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమైన బీఆర్ఎస్, బీజేపీ నేతలు కేవలం శవాలపై పేలాలు ఏరుకునే రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు.

## హౌతీలపై దాడికి అమెరికా రెడీ.. చివరి నిమిషంలో ట్రంప్ యూటర్న్..

ఇంటర్నెట్ డెస్క్:

యెమెన్‌కు చెందిన హౌతీల దాడులతో సౌదీ అరేబియా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ఈ నేపథ్యంలో సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ (ఎంబీఎస్) అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను సహాయం కోరారు. హౌతీలపై సైనిక చర్య తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందుకు ట్రంప్ కూడా అంగీకరించారు. బాంబులు కూడా లోడ్ చేసి సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మనసు మార్చుకున్నట్టు సమాచారం. హౌతీ బలగాలు యెమెన్‌లోని ఎర్ర సముద్ర తీర ప్రాంతాల్లో, ముఖ్యంగా బాబ్ అల్-మందబ్ జలసంధి సమీపంలో ఆధిపత్యం సాధించడంతో సౌదీకి, అంతర్జాతీయ నౌకాయానానికి సమస్యగా మారింది. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో ఎంబీఎస్ ఫోన్‌లో మాట్లాడి, హౌతీలపై ప్రత్యక్ష సైనిక చర్య తీసుకోవాలని కోరినట్లు అమెరికా అధికారులు వెల్లడించారు. అంతకుముందు కూడా ఎంబీఎస్ ట్రంప్‌తో ఈ అంశంపై మాట్లాడినట్లు వార్తలు వచ్చాయి. దీంతో ట్రంప్ హౌతీలపై దాడులకు సిద్ధమయ్యారు.ట్రంప్ ఆదేశాల తర్వాత అమెరికా సైనిక కమాండర్లు హౌతీ స్థావరాలకు సంబంధించిన లక్ష్యాలను ఖరారు చేశారు. దాడులకు ఎంపిక చేసిన అమెరికా యుద్ధ విమానాలకు బాంబులను కూడా లోడ్ చేశారు. దాడులకు దాదాపు సిద్ధంగా ఉన్న సమయంలో ట్రంప్ మరోసారి తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. దాడులు వద్దని ఆదేశాలు జారీ చేశారు. ప్రస్తుతం హౌతీలపై వైమానిక దాడులు ఉండవని అమెరికా అధికారులు తెలిపారు. ట్రంప్ నిర్ణయం వెనుక పలు అంశాలు ఉన్నట్లు సమాచారం. అమెరికా ఇప్పటికే ఇరాన్‌తో కొనసాగుతున్న యుద్ధంలో నిమగ్నమై ఉంది. ఈ సమయంలో యెమెన్‌లో హౌతీలపై మరో సైనిక చర్య వల్ల అమెరికా బలగాలపై అదనపు భారం పడే అవకాశం ఉంది. అలాగే సౌదీ అరేబియా తరఫున హౌతీలపై నేరుగా యుద్ధంలోకి దిగడాన్ని అమెరికా అధ్యక్షుడి సన్నిహితులు వ్యతిరేకించినట్లు తెలుస్తోంది. దీంతో హౌతీలపై సైనిక చర్యలకు ట్రంప్ ప్రస్తుతానికి వెనకడుగు వేసినట్టు సమాచారం. అయితే ఈ నిర్ణయం శాశ్వతమా లేదా తాత్కాలికమా అన్నది స్పష్టంగా లేదు.

## వందేమాతరంపై కర్ణాటక అసెంబ్లీలో మళ్లీ రగడ

ఇంటర్‌నెట్ డెస్క్:

వందేమాతరంపై కర్ణాటక అసెంబ్లీ, విధానసభలో సోమవారం కాసేపు రచ్చ జరిగింది. రాష్ట్రంలో నెలకొన్న కరువు పరిస్థితులు, పశ్చిమ కనుమలకు సంబంధించి కస్తూరిరంగన్ రిపోర్టుపై చర్చించడానికి కర్ణాటక ప్రభుత్వం మూడు రోజుల పాటు ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తోంది. సోమవారం అసెంబ్లీ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. కార్యకలాపాలు ప్రారంభం కావడానికి ముందు నాయకులు వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అయితే, రెండు చరణాల తర్వాత కాంగ్రెస్ నేతలు పాడడం ఆపేశారు. కానీ, బీజేపీ నేతలు మాత్రం మొత్తం చరణాలు పాడారు. కాంగ్రెస్ నాయకులు రెండు చరణాలే పాడడంతో బీజేపీ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రభుత్వ తీరును ఎండగట్టారు. తర్వాత వివిధ ప్రముఖులకు స్పీకర్ జీఎస్ పాటిల్ సంతాపం తెలిపారు. గత నెల 27న కన్నుమూసిన ఎమ్మెల్యే ఆర్‌బీ శిరియణ్ణవర్‌కు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ నివాళి అర్పించారు.

**విధానసభలోనూ అదే సీన్**

విధానసభలోనూ వందేమాతరంపై అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. ఇక్కడ కూడా అధికార పార్టీ నేతలు వందేమాతరంలోని రెండు చరణాలే పాడగా.. ప్రతిపక్ష బీజేపీ నేతలు మొత్తం చరణాలు ఆలపించారు. అధికార పార్టీ నేతలు రెండు చరణాలే పాడడంపై బీజేపీ నేతలు తీవ్రంగా మండిపడ్డారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మండలి చైర్మన్ సలీం అహ్మద్.. రాజ్యాంగ పీఠికను చదువుతుండగానే బీజేపీ నేతలు మిగతా చరణాలను పూర్తిగా పాడారు. పూర్తి గేయాన్ని ప్లే చేయనందుకు ప్రభుత్వంపై బీజేపీ నేతలు విమర్శలు చేశారు. కాగా.. తన అధికారిక కార్యక్రమాల్లో వందేమాతరంలోని మొదటి రెండు చరణాలనే పాడాలని కర్ణాటక ప్రభుత్వం ఇటీవలే ఆదేశాలు జారీ చేసింది.

## హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనాన్ని నిషేధించడం దారుణం: బండి సంజయ్

హైదరాబాద్,

హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై నిమజ్జనాన్ని నిషేధించడం దారుణమని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ పేర్కొన్నారు. భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ కమిటీ ప్రతినిధుల అరెస్ట్ దుర్మార్గమని రాష్ట్ర ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. ఈరోజు (సోమవారం) హైదరాబాద్‌లో మీడియాతో బండి సంజయ్ మాట్లాడారు. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన తెలుపుతున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులను అరెస్ట్ చేయడం సరికాదని అన్నారు.ప్రతి ఏడాది ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనం జరుపుకోవడం ఆనవాయితీగా వస్తోందని బండి సంజయ్ తెలిపారు. ఈసారి కూడా ట్యాంక్‌బండ్‌పై నిమజ్జనానికి అనుమతించాల్సిందేనని స్పష్టం చేశారు. భాగ్యనగర్ ఉత్సవ కమిటీ ప్రధాన కార్యదర్శి శశిధర్‌తో పాటు అరెస్ట్ చేసిన వారందరినీ బేషరతుగా విడుదల చేయాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై బుధవారం సుప్రీంలో విచారణ

న్యూఢిల్లీ,

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. పార్టీ ఫిరాయింపుల కేసులో తెలంగాణ హైకోర్టు తనపై విధించిన అనర్హత వేటును సవాల్ చేస్తూ దానం నాగేందర్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై దానం తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి సుప్రీంకోర్టులో మెన్షన్ చేశారు. ఈ పిటిషన్‌ను సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం బుధవారం(సెప్టెంబర్ 23) విచారణ జరపనుంది. తెలంగాణ హైకోర్టు తీర్పుపై స్టే ఇవ్వాలని కోరుతూ దానం నాగేందర్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.ఇటీవల దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి అనర్హుడిగా తెలంగాణ హైకోర్టు ప్రకటించిన విషయం తెలిసిందే. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరఫున ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం నాగేందర్.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా సికింద్రాబాద్ నుంచి పోటీ చేశారు. ఈ నేపథ్యంలో దానంపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి తెలంగాణ హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకున్న హైకోర్టు.. దానంపై అనర్హత వేటు వేస్తూ తీర్పు ఇచ్చింది.

## జూరాల ఆయకట్టు రైతాంగానికి నీటిని విడుదల చేయాలి: డీకే అరుణ

మహబూబ్ నగర్,

కాంగ్రెస్ ప్రభుత్వంపై మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ ఆగ్రహం వ్యక్తం చేశారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి తక్షణమే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈరోజు(సోమవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. ప్రస్తుతం రైతాంగం నీటి కోసం అల్లాడుతుంటే.. ఎండాకాలం బూచి చూపడం సమంజసం కాదని మండిపడ్డారు. జూరాలలో ఇప్పటికీ నీరు సమృద్ధి గానే ఉందని తెలిపారు. ఎండా కాలానికి ఇక్కట్లు వస్తే.. ఎగువన కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వమే ఉందని.. అప్పుడు నీటిని విడుదల చేయించుకోవచ్చని సలహా ఇచ్చారు. ప్రస్తుతం కృష్ణా నదికి ఇంకా వరద వచ్చే అవకాశం కూడా ఉందన్నారు. రైతులు కూడా నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రైతుల ఆందోళనకు అండగా నిలుస్తామని ఎంపీ డీకే అరుణ స్పష్టం చేశారు. నిన్న(ఆదివారం) జూరాల ప్రాజెక్ట్ కింద కాలువలకు సాగునీటిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జూరాల డ్యాం గద్వాల-ఆత్మకూరు రహదారిపై, కర్నూల్-గద్వాల రహదారిపై, కలెక్టరేట్ ముందు రైతులు ఆందోళన చేసిన విషయం తెలిసిందే. రైతుల ఆందోళనకు బీజేపీ నేతలు మద్దతు తెలియజేశారు. అంతేకాకుండా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎంపీ డీకే అరుణ ఫోన్ చేసి పరిస్థితిని వివరించారు. జూరాల ఆయకట్టు రైతాంగానికి సాగునీటిని విడుదల చేయాలని.. సాగు చేసిన పంటలను కాపాడాలని వినతి చేశారు.

## ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిది: కేటీఆర్

హైదరాబాద్,

ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ నివాళులర్పించారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. ప్రజా ఉద్యమాల్లో కొండా లక్ష్మణ్ బాపూజీ పాత్ర మరువలేనిదని కొనియాడారు. కొండా బాపూజీ ఇంట్లోనే టీఆర్ఎస్ పుట్టిందని గుర్తుచేశారు. ఉద్యమాలే ఊపిరిగా... పోరాటాలే పరమావధిగా బ్రతికిన ధీశాలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. స్వాతంత్ర్య ఉద్యమం నుంచి మొదలుకొని మలిదశ తెలంగాణ ఉద్యమం వరకు.. ప్రజా ఉద్యమాల్లో ఆయన పాత్ర మరువలేనిదన్నారు.కేసీఆర్ అధ్యక్షతన తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ కొండా లక్ష్మణ్ బాపూజీ ఇంట్లోనే పుట్టిందని.. జలదృశ్యం సాక్షిగా మలిదశ తెలంగాణ ఉద్యమానికి బీజం పడిందని కేటీఆర్ తెలిపారు. రాష్ట్ర సాధన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం ట్యాంక్ బండ్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిందని... వారి పేరును హార్టికల్చరల్ యూనివర్సిటీకి పెట్టుకుని గౌరవించిందన్నారు. నేడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అంటూ ఎక్స్‌లో కేటీఆర్ పోస్ట్ చేశారు.

## పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుంది: రమ్యా రావు

ఇంటర్‌నెట్ డెస్క్:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేస్తూ ప్రజల మద్దతు పొందుతుంటే 22ఏ అంటూ రాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్‌పై టీపీసీసీ సీనియర్ నేత రమ్యారావు మండిపడ్డారు. పదేళ్ల పాలనలో కేసీఆర్ కుటుంబం అడ్డగోలుగా దోచుకుందని విమర్శించారు. సోమవారం గాంధీ భవన్‌లో మీడియాతో ఆమె మాట్లాడారు. 'మాకు వందల ఎకరాలు ఉన్నాయని కేటీఆర్ అంటున్నారు. నేను కేసీఆర్ సొంత అన్న బిడ్డను. కేటీఆర్ ఆరోపిస్తున్నట్లుగా ఆ వందల ఎకరాలలో మా భూమి ఎక్కడ ఉంది? నేను, కవిత ఇద్దరం ఇంటి వాళ్లం. మేము కాకుండా సంబంధంలేని సంతోష్ రావు కేసీఆర్ దగ్గర ఎందుకు ఉంటున్నాడు? ఆయన అడ్డగోలుగా సంపాదించి నన్ను, కవితను ఇంటి నుంచి బయటకు పంపిస్తే నువ్వు (కేటీఆర్) ఎందుకు మౌనంగా ఉంటున్నావు? నీకు సంతోష్ బినామీనా? ఎందుకు భయపడుతున్నావు?' అని రమ్యారావు వ్యాఖ్యానించారు.

### గ్రామానికి సంబంధంలేని వారు కూడా పట్టాలు తీసుకున్నారు

సంతోష్ రావుకు 2013లో క్వారీలో 25 శాతం వాటా ఉండేదని, 2015లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రాజెక్టులో ముంపుకు గురైందంటూ సంతోష్ ఇంటి వాళ్లందరూ ఇళ్ల పట్టాలు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. కుదురుపాక గ్రామానికి సంబంధం లేని వారు కూడా ప్లాట్లు తీసుకున్నారని విమర్శించారు. కుదురుపాక గ్రామంలో ఒక్క సంతోష్ రావు, ఆయన కుటుంబ సభ్యులు కలిసి 8 ప్లాట్లు తీసుకున్నారని ఆమె ఆరోపించారు. '2018లో సంతోష్ రావుకు రాజ్యసభలో అవకాశం ఇచ్చారు. ఆ సందర్భంగా సంతోష్ ఒక్క ప్లాట్‌ను మాత్రమే అఫిడవిట్‌లో చూపించారు. 8 ప్లాట్లు తీసుకుని ఒక్క ప్లాటే ఎలా చూపించారు? 200 గజాల భూమిని కూడా వదలకుండా అడ్డగోలు అక్రమాలకు పాల్పడ్డారు. అంతేకాకుండా కుదురుపాక గ్రామంలో మెయిన్ రోడ్డులో బాధితుల భూములను అడ్డగోలుగా కొన్నాడు' అని రమ్యా రావు పేర్కొన్నారు.

### చెప్పులు కూడా లేని సంతోష్‌కు కోట్ల ఆస్తులు ఎలా వచ్చాయి?

కరీంనగర్‌లో ఉన్నప్పుడు సంతోష్ రావుకు చెప్పులు కూడా లేవని రమ్యా రావు అన్నారు. ఇంట్లో పనిచేసే ఒక పనిపిల్ల డబ్బును కూడా ఆయన గుంజుకున్నారని, అలాంటి మనిషికి ఇప్పుడు కోట్ల రూపాయల ఆస్తులు ఎలా వచ్చాయని ఆమె ప్రశ్నించారు. 'మార్కుక్ గ్రామంలో ఆయనకు 9 ఎకరాల భూమి ఎలా వచ్చింది? బంజారాహిల్స్ రోడ్ నంబర్ 14లో భూమి, ఇల్లు ఎక్కడి నుంచి వచ్చాయి? కరీంనగర్‌లో సింగిల్ బెడ్ రూమ్‌లో ఉన్న ఆయనకు 2018 తర్వాత కొండాపూర్, బంజారాహిల్స్‌లో ఆస్తులు ఎలా వచ్చాయి?' అని రమ్య నిలదీశారు. అక్కను, చెల్లిని ఇంటి నుంచి బయటకు పంపి సంతోష్ రావును ఎందుకు పక్కన పెట్టుకున్నారని కేటీఆర్‌ను ప్రశ్నించారు. సంతోష్ భార్య రోహిణి పేరు మీద నానక్ రామ్‌గూడలో పెద్ద కమర్షియల్ బిల్డింగ్ ఎలా వచ్చిందని ఆమె నిలదీశారు.

## జూరాలలో 9 టీఎంసీల నీళ్లు.. రైతులకు ఎందుకివ్వరు? నిరంజన్ రెడ్డి ఫైర్

వనపర్తి జిల్లా,

జూరాల ప్రాజెక్టు చీఫ్ ఇంజినీర్‌కు తాగు, సాగునీటి అవసరాలపై అవగాహన లేదని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శించారు. ఈరోజు(సోమవారం) మీడియాతో మాట్లాడుతూ.. జూరాల ప్రాజెక్టులో ప్రస్తుతం 9 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయన్నారు. తాగునీటి అవసరాలకు 1.05 టీఎంసీల నీళ్లు మాత్రమే అవసరమని చెప్పుకొచ్చారు. స్థానిక నాయకులకు అవగాహన లేకుండా తొమ్మిది ౹వీజల నీటి నిల్వ ఉంచి.. రైతుల సాగుకు నీళ్లు ఇవ్వకపోవడం దారుణమని మండిపడ్డారు. సాగునీటి అవసరాలకు ఆరు టీఎంసీల నీటిని ఉపయోగించుకోవచ్చని సూచించారు. తాగునీటి అవసరాలకు నీళ్లు లేకపోతే కర్ణాటకలో 150 టీఎంసీల నీటి నిల్వలు ఉన్నాయని.. అక్కడి ప్రభుత్వాన్ని అడిగి తీసుకునే వెసులుబాటు ఉందని వెల్లడించారు.ఎమ్మెల్యేలకు, మంత్రులకు సాగునీటిపై కనీసం అవగాహన లేదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్‌కు పేరొస్తుందనే కక్షతో రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం పగ తీర్చుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మంచినీటి వంక పెట్టి సాగునీరు ఇవ్వకుండా దొంగ డ్రామాలాడుతున్నారని ఫైర్ అయ్యారు. 'నీటి లెక్కల విషయంలో రైతులను తప్పుదోవ పట్టిస్తున్నట్టుగా ఉంటే.. నన్ను జైలుకు పంపండి. లేదంటే మీరు ముక్కు నేలకు రాసి చంపలేసుకుని రైతులకు సాగునీటిని ఇవ్వండి' అని డిమాండ్ చేశారు.నీటి వాటాలను తేల్చాల్సిన కేంద్ర ప్రభుత్వం.. పక్క రాష్ట్రాల నేతలతో కుమ్మక్కై తెలంగాణకు తీరని అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి ఆరోపించారు. ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు.. పోలీసులను అడ్డుపెట్టుకొని బీఆర్ఎస్ నాయకులను ఇబ్బంది పెడుతున్నారని.. వారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని వార్నింగ్ ఇచ్చారు. జూరాలలో నీళ్లు ఉన్నాయని.. రైతులకు సాగు నీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 'పంటలు ఎండిపోతే.. మీ రాజకీయ భవిష్యత్తు ఎండిపోతుంది. రైతుల ఉసురు తగులుతుంది' అంటూ నిరంజన్ రెడ్డి హెచ్చరించారు.

# “మీకు దండం పెడతాం సార్.. మాకు తాగునీరు అందేలా చేయండి” అంటూ గ్రామస్థుల వేడుకోలు




అర్జున్ సమాచారం సెప్టెంబర్ 21బెల్లంపల్లి నియోజకవర్గ ప్రతినిధి

మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని పెద్ద ధర్మారం గ్రామంలో తీవ్రంగా ఉన్న తాగునీరు, డ్రైనేజీ మరియు పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ రక్షణ సేన కాసిపేట మండల ఇంచార్జి సోదరి సురేష్ ఆధ్వర్యంలో గ్రామస్థులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో డ్రైనేజీ సమస్య ఎక్కువగా ఉందని, మురుగునీరు ఇళ్ల పరిసరాల్లో నిలిచిపోవడంతో దోమలు విపరీతంగా పెరుగుతున్నాయని గ్రామస్థులు తెలిపారు. దోమల బెడద కారణంగా ఇళ్లలో డెంగ్యూ మలేరియా వంటి జ్వరాలు వస్తున్నాయని, ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే దోమల నివారణ చర్యలు, ఫాగింగ్, మురుగునీటి తొలగింపు చేపట్టాలని అధికారులను కోరారు. అదేవిధంగా గ్రామంలో తాగునీటి సమస్య కూడా తీవ్రంగా ఉందని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని తెలిపారు. “మీకు దండం పెడతాం సార్.. మాకు తాగునీరు అందేలా చేయండి” అంటూ గ్రామస్థులు తమ ఆవేదనను అధికారులను వేడుకున్నారు. సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పెద్ద ధర్మారంలో తాగునీరు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలను తక్షణమే పరిష్కరించి, ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువజన నాయకులు గంగాధరి రాజ్ కుమార్ మరియు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## కళాశాల ముందు బస్సులు నిలపాలి

### –జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలి: పి. సికిందర్



అర్జున్ సమాచారం. సెప్టెంబర్ 21. (స్టాఫ్ రిపోర్టర్) మంచిర్యాల జిల్లా.

జైపూర్, సెప్టెంబర్ 21:జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి. సికిందర్ అన్నారు. సోమవారం జైపూర్‌లో ఆయన మాట్లాడుతూ కళాశాల ముందు ఆర్టీసీ బస్సులు నిలపకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కళాశాల ముందు బస్సులు నిలిపితే విద్యార్థుల ప్రయాణ దూరం తగ్గుతుందని పేర్కొన్నారు.కళాశాలలో క్రీడా స్థలం ఉన్నప్పటికీ క్రీడలకు అనుకూలంగా లేకపోవడంతో విద్యార్థులు క్రీడలకు దూరమవుతున్నారని అన్నారు. ఆట స్థలాన్ని క్రీడలకు అనుకూలంగా తీర్చిదిద్దాలని కోరారు.కళాశాల చుట్టూ ప్రహరీ గోడ లేకపోవడంతో అసాంఘిక కార్యక్రమాలు చోటుచేసుకునే అవకాశం ఉందని తెలిపారు. దీనివల్ల మహిళా విద్యార్థులు, అధ్యాపకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. వెంటనే కళాశాల చుట్టూ ప్రహరీ గోడ నిర్మించాలని డిమాండ్ చేశారు.కళాశాలలో తాగునీటి శుద్ధి పరికరం ఉన్నప్పటికీ పనిచేయకపోవడంతో విద్యార్థులు బయట నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తోందని తెలిపారు. వెంటనే పరికరానికి మరమ్మతులు చేయించి విద్యార్థులకు నాణ్యమైన తాగునీరు అందించాలని కోరారు.జైపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని సమస్యలపై సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని పి. సికిందర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా కోశాధికారి జి. సౌమ్య, జిల్లా నాయకులు అక్షయ, కేవీ చారి, స్వప్న, శ్వేత, కిరణ్, మహేష్, ధీరజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

## మూడు రోజుల ప్రసవ వేదనతో బాధపడుతున్న గొర్రెకు చికిత్స

### మృతిచెందిన గొర్రె పిల్లను బయటకు తీసి తల్లి గొర్రెను కాపాడిన వెటర్నరీ అసిస్టెంట్ రేఖ




అర్జున్ సమాచారం./ముత్తారం రిపోర్టర్

ముత్తారం మండలంలోని మచ్చుపేట గ్రామానికి చెందిన గొర్రెల కాపరి జట్ట వేన రాజయ్యకు చెందిన గొర్రె మూడు రోజులుగా ప్రసవ వేదనతో తీవ్రంగా ఇబ్బందులు పడుతోంది. ప్రసవం కాకపోవడంతో రాజయ్య వెటర్నరీ సిబ్బందిని సంప్రదించారు.సమాచారం అందుకున్న వెటర్నరీ అసిస్టెంట్ రేఖ వెంటనే స్పందించి గొర్రెను పరీక్షించారు. పరీక్షలో గొర్రె కడుపులోనే పిల్ల మృతిచెందినట్లు గుర్తించారు. దీంతో జాగ్రత్తగా చికిత్స నిర్వహించి, మృతిచెందిన గొర్రె పిల్లను బయటకు తీశారు.అనంతరం తల్లి గొర్రెకు అవసరమైన వైద్యం అందించి ప్రాణాలను కాపాడారు. సకాలంలో స్పందించి తన గొర్రెను కాపాడిన వెటర్నరీ అసిస్టెంట్ రేఖకు గొర్రెల కాపరి రాజయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## వెంకటేశ్వర ఆలయంలో భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజ

అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 21,
రామగిరి డెస్క్:



రామగిరి మండలంలోని వెంకటేశ్వర ఆలయంలో గణనాధుని సన్నిధిలో కుంకుమ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ శ్రీమతి కొండవెన దివ్యసుధాకర్ యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళలు కుంకుమ పూజలో పాల్గొని గణనాధునికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారి ఆశీస్సులు పొందారు.గణనాధుని ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆలయ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## భీమారం ప్రజావాణిలో రెండు దరఖాస్తుల స్వీకరణ

భీమారం(మంచిర్యాల),అర్జుణ్ సమాచారం, సెప్టెంబర్ 21 :

భీమారం మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నోడల్ అధికారి రెండు దరఖాస్తులను స్వీకరించారు..భీమారం మండలంలోని డీటీసీపీ వెంచర్లకు సంబంధించిన వివరాలు, నియమ నిబంధనలు తెలియజేయాలని ఒకరు దరఖాస్తు చేసుకోగా, మరొకరు తన సొంత ఇంటి క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు సమర్పించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.




## ఫ్లోరింగ్ పనులతో ప్రయాణికులకు ఇబ్బందులు తొలగింపు




అర్జున్ సమాచారం । సెప్టెంబర్ 21 । ముత్తారం రిపోర్టర్

ముత్తారం మండలంలోని హరిపురం గ్రామ బస్టాండ్‌లో వర్షపు నీరు నిలిచే సమస్యకు ఎట్టకేలకు పరిష్కారం లభించింది. బస్టాండ్ ప్రాంగణం ప్రధాన రహదారి కంటే కింది స్థాయిలో ఉండటంతో వర్షాలు కురిసిన ప్రతిసారి నీరు నిలిచిపోయేది. దీంతో బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు, విద్యార్థులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు.బస్టాండ్ ఆవరణలో నీరు నిలిచి బురదగా మారడంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు కలగడంతో పాటు దోమల బెడద కూడా ఏర్పడేది. వర్షం కురిసిన సమయంలో పరిస్థితి మరింత దారుణంగా ఉండేది.ఈ సమస్యను గుర్తించిన గ్రామ సర్పంచ్ మెంగని సమత తిరుపతి బస్టాండ్ ప్రాంతాన్ని పరిశీలించి శాశ్వత పరిష్కారం కోసం చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం బస్టాండ్ ప్రాంగణంలో ఫ్లోరింగ్ పనులు చేపట్టి, వర్షపు నీరు నిలిచిపోకుండా ప్రాంగణ స్థాయిని సరిచేశారు. నీరు బయటకు వెళ్లేలా అవసరమైన ఏర్పాట్లు చేశారు. చాలాకాలంగా ఉన్న సమస్యకు సర్పంచ్ చొరవతో పరిష్కారం లభించడంతో హరిపురం గ్రామస్థులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజా ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్.



జగిత్యాల ప్రతినిధి ::అర్జున్ సమాచారం సెప్టెంబర్ 21::

– బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని అధికారులకు ఆదేశం.

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 12 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడడం జరుగుతోందని తెలిపారు.

## టేకుమట్ల ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ ఆకస్మిక తనిఖీ, విద్యార్థులతో కలిసి భోజనం

అర్జున్ సమాచారం చెన్నూర్ నియోజకవర్గ ప్రతినిధి

జైపూర్, మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని టేకుమట్ల గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో సర్పంచ్ బల్ల వెంకటేష్ ఈరోజు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వంటగదిని సందర్శించి, వంట ప్రక్రియ, ఆహార నాణ్యత, పరిశుభ్రతను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి కూర్చుని మధ్యాహ్న భోజనం చేశారు. పిల్లలతో మాట్లాడుతూ భోజనం రుచి, నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ప్రభుత్వ మెనూ ప్రకారమే ప్రతిరోజూ విద్యార్థులకు భోజనం అందించాలని సిబ్బందికి స్పష్టం చేశారు. పరిశుభ్రమైన వాతావరణంలో వంట చేయాలని, ఆహార నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడవద్దని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యమే ప్రథమ ప్రాధాన్యమని, మధ్యాహ్న భోజన నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సర్పంచ్ విద్యార్థులతో కలిసి భోజనం చేయడం పట్ల ఉపాధ్యాయులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## భీమిని పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ





అర్జున్ సమాచారం సెప్టెంబర్ 21 బెల్లంపల్లి నియోజకవర్గం ప్రతినిధి

రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో గల భీమిని పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తాండూర్ సీఐ దేవయ్య,భీమిని ఎస్ఐ కోటేశ్వర్ పుష్పగుచ్ఛాలు అందించి డీసీపీకి స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ పోలీసు వందనాన్ని స్వీకరించారు.ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను,వివిధ కేసుల్లో స్వాధీనం చేసుకున్న వాహనాలను డీసీపీ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ ఆవరణను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. అనంతరం రిసెప్షన్ సెంటర్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, సంబంధిత రికార్డులను తనిఖీ చేశారు.స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో కేసుల వివరాల నమోదు, అప్‌లోడ్ ప్రక్రియపై వివరాలు తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల ఫైళ్లు,క్రైమ్ రికార్డులు తదితరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతి,పెండింగ్ వ్యవహారాలపై సీఐ దేవయ్య,ఎస్ఐ భూమేష్‌లను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరచూ సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలను పెంపొందించుకోవడంతో పాటు, సమాచార వ్యవస్థను మరింత పటిష్ఠం చేసుకోవాలని సూచించారు.మత్తు పదార్థాల నిర్మూలనకు ప్రత్యేకంగా కృషి చేయాలని తెలిపారు.ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని,సీసీ కెమెరాల అవసరం, ప్రాముఖ్యతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరిస్తూ, వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని, ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించాలని సూచించారు.

## గణేష్ నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

### అవాంఛనీయ ఘటనలు

### జరగకుండా శాఖల మధ్య సమన్వయం

అర్జున్ సమాచారం చెన్నూరు నియోజకవర్గం ప్రతినిధి

గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, విజయవంతంగా నిర్వహించేందుకు జైపూర్ మండలంలోని వివిధ శాఖల అధికారులతో సోమవారం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (స్ టీ పి పి )లో ఏ సి పి వెంకటేశ్వర్ ఆధ్వర్యంలో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ సి పి వెంకటేశ్వర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అన్ని శాఖల అధికారులు పరస్పరం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. నిమజ్జన ప్రాంతాల్లో భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, వైద్య సేవలు, అగ్నిమాపక ఏర్పాట్లు, రక్షణ చర్యలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నిమజ్జన కార్యక్రమానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఏసీపీ వెంకటేశ్వర్, సీఐ నవీన్ కుమార్, ఎంపీడీవో శ్రీపతి బాపురావు, తహసీల్దార్ వనజారెడ్డి, ఎస్ ఐ భూమేష్, ఫిషరీస్ సూపర్వైజర్ శ్రవణ్, మెడికల్ అధికారి శ్రావ్య, స్ టీ పి పి సింగరేణి అధికారులు, ఫైర్, ఫారెస్ట్ శాఖల అధికారులు, పాల్గొన్నారు



PRGI NO: TGTEL/25/A5314

అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : లింగం రాజయ్య

బ్యూరో చీఫ్ : గిరవెన రాకేష్

# ఘనంగా వినాయక నిమజ్జన వేడుకలు




చెన్నూర్ ,(అర్జున సమాచారం సెప్టెంబర్ 21) : శార్వాణి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో వినాయక నిమజ్జన వేడుకలను ఆదివారం భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్లారు. విద్యార్థులు భక్తి పాటలు, నినాదాలతో ఉత్సాహంగా పాల్గొనగా, తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది సహకరించారు. అనంతరం భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాన్ని నిమజ్జనం చేశారు. విద్యార్థుల ఉత్సాహం, తల్లిదండ్రుల సహకారం, పాఠశాల సిబ్బంది భాగస్వామ్యంతో నిమజ్జన వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## సంపాదకీయం...

# ఈ చట్టాన్ని చుట్టచుట్టి...

దేశంలో అన్నిరకాల అవినీతినీ అరికట్టేందుకు తీసుకునే చర్యలకు మొదటి మెట్టుగా రాజకీయ అవినీతిని అరికట్టేందుకు పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం ఎంతో ఉపయోగకరంగా ఉండగలదని 1980ల నాటి కేంద్ర విజిలెన్స్ కమిషనర్ ఒకరు అభిప్రాయపడ్డారు. 1985 లో రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం తీసుకురావాలని సంకల్పించిన సందర్భంలో ఆ పెద్దాయన ఇలా వ్యాఖ్యానించారు. ప్రజాజీవన ప్రక్షాళనలో ఇది మొదటి అడుగు కాగలదని ఈ చట్టం తెచ్చిన ఆనాటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ ఆశాభావం వ్యక్తం చేసారు. ఎంతటి బలమయిన చట్టాలనయినా తూట్లు పొడవగల సామర్థ్యం మన రాజకీయ పార్టీలకూ, ప్రజాప్రతినిధులకు ఉంటుందని ఆ ఇద్దరూ అప్పట్లో ఊహించి కూడా ఉండరు. అందుకే ఈ చట్టంవల్ల దేశానికి మంచి జరుగుతుందని ఆశించారు. దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను రక్షించి, దాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ చట్టం ఏర్పడింది. చాలాకాలం తర్జనభర్జనల తరువాత ఈ చట్టం వచ్చింది. ఒక అంచనా ప్రకారం 1967, 1971 సార్వత్రిక ఎన్నికల్లో మన దేశంలో అటు లోక్‌సభకు గాని, ఇటు రాష్ట్రాల శాసనసభలకు గాని ఎన్నికైన దాదాపు నాలుగువేలమంది ప్రజా ప్రతినిధులలో యాభై శాతంమంది అంటే, దాదాపు రెండువేలమంది తాము గెలిచిన పార్టీ నుంచి ఫిరాయించి వేరే పార్టీలలో చేరినవారే. దీనివల్ల దేశంలో ఆ కాలంలో తీవ్రమయిన రాజకీయ సంక్షోభం నెలకొన్నది. ఈ కారణం చేతనే పార్టీ ఫిరాయింపుల్ని నిరోధించడానికి ఒక చట్టం తేవాలన్న ఆలోచన అప్పుడు మొదలై రాజీవ్ గాంధీ ప్రధానమంత్రి అయ్యాక 1985 లో చట్టరూపం దాల్చింది. ఆ తరువాత 2003 లో అటల్ బిహారీ వాజపాయి ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో ఈ చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు రాజ్యాంగ సవరణ తీసుకొచ్చారు. ఈ సవరణలతో కూడిన చట్టం 2004 లో మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి గా ఉన్న కాలంలో అమల్లోకి వచ్చింది. గురైన మొట్టమొదటి ప్రజాప్రతినిధి మిజోరాం రాష్ట్రానికి చెందిన లాల్ డు హేమా. 1984లో ఆయన కాంగ్రెస్ అభ్యర్థిగా లోక్‌సభకు ఎన్నికై 1986లో పార్టీ సభ్యత్వం వదులుకోవడంతో 88 నవంబర్ లో లోక్‌సభ స్పీకర్ ఆయనను అనర్హుడిగా ప్రకటించారు. ఈ చట్టం ప్రకారం అనర్హతకు గురైన తొలి శాసనసభ్యుడు కూడా లాల్ డు హేమానే. 2018లో మిజోరాం శాసనసభకు స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైన హేమా తర్వాత మిజోరాం పీపుల్స్ మూమెంట్ పార్టీలో చేరడంతో 2020 లో అనర్హతకు గురయ్యారు. స్వతంత్ర అభ్యర్థిగా ఎన్నికైతే ఏ రాజకీయ పార్టీలోనైనా చేరే స్వేచ్ఛ ఉంటుందని భ్రమ పడేవాళ్లకు ఇదొక గుణపాఠంగా ఉంటుంది. ఇప్పుడెందుకు మనం ఈ పార్టీ ఫిరాయింపుల చట్టాన్ని గురించి మాట్లాడుకుంటున్నాం? నిజానికి ఎనభై అయిదులో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తేవడం, ఆ తర్వాత దాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేసే ఆలోచనతో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం 2003లో కొన్ని సవరణలు తీసుకురావడం, ఆ సవరణలతో కూడిన కొత్త చట్టాన్ని 2004లో కాంగ్రెస్ నాయకత్వంలోని యుపిఎ ప్రభుత్వం ఆమోదించి అమలులోకి తీసుకురావడం జరిగింది. ఈ ప్రక్రియను ఒకసారి గమనించినట్టయితే నాటినుండి నేటివరకు కూడా ఈ చట్టం తేవడం గాని, సవరణలు చేయడం గాని అన్నీ ఒక ప్రహసనంగానే కనిపిస్తాయి. ఈ మాట ఎందుకు అనవలసి వస్తున్నదంటే ఈ చట్టంలో ఉన్న లొసుగులను ఆధారంగా చేసుకుని ఈ నలభై ఏళ్ల కాలంలో దేశంలో దాదాపు అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు చట్టసభలలో తమ బలాన్ని పెంచుకోవడానికి ప్రయత్నిస్తే, వ్యక్తిగత ప్రయోజనాలో, అధికార ప్రాపకమో, మరొకటో ఆశించి చాలామంది ప్రజాప్రతినిధులు గోడదూకడం జరుగుతున్నందువల్ల. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని ఎవరికివారే తమకు అనుకూలమైన విధంగా అన్వయించుకున్నారు.

# కుమారుడి జన్మదినం సందర్భంగా రూ.5 వేల విలువైన నోట్ పుస్తకాల పంపిణీ

**అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 21రామగిరి డెస్క్**




రామగిరి మండలం రత్నాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ సెంటినరీ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఓసీపీ-3 ఉద్యోగి, పోతనకాలని గ్రామానికి చెందిన పోలు నాగరాజు--మమత దంపతుల కుమారుడు రియాన్ష్ నాలుగో జన్మదిన వేడుకలను పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు తన కుమారుడి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు సుమారు రూ.5 వేల విలువైన నోట్ పుస్తకాలను అందజేశారు. నాగరాజు స్నేహితుడు శనిగరపు పోచయ్య సతీమణి మారేపల్లి ఈశ్వరి ఇదే పాఠశాలలో హెచ్‌ఎంగా పనిచేస్తున్నారు. ఆమె ప్రోత్సాహంతో పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం మారేపల్లి ఈశ్వరి, శనిగరపు పోచయ్య, ఉపాధ్యాయులు బొడ్డు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమారం ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడిగా రామ్ నాయక్

**భీమారం(మంచిర్యాల),అర్జున్ సమాచారం, సెప్టెంబర్ 21:**

భీమారం మండల ఎస్టీ మోర్చా అధ్యక్షుడిగా బూర్గుపెల్లికి చెందిన దారావత్ రామ్ నాయక్ నియమితులయ్యారు. ఈ మేరకు మంచిర్యాల జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు అడే ప్రేమ్ సింగ్ ఆయనను నియమించారు. ఈ నియామక పత్రాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘునాథ్ వెర్రబెల్లి చేతుల మీదుగా రామ్ నాయక్ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రామ్ నాయక్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్టీ సామాజిక వర్గ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడంతో పాటు పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దుర్గం అశోక్, మండల అధ్యక్షుడు బోర్లకుంట శంకర్‌తో పాటు మండల ప్రజలకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



అర్జున్ సమాచారం

www.arjunsamaachaaram.in

తెలుగు దినపత్రిక

## ఆట



# చెన్నై యాజమాన్యం క్లారిటీతో తెరపడిన ఉత్కంఠ




చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో ధోనీ వాటాలు కోరారనే ప్రచారం క్రీడా వర్గాల్లో పెద్ద ఎత్తున కలకలం రేపింది. ఈ ఊహాగానాలపై సీఎస్కే యాజమాన్యం అధికారికంగా స్పందిస్తూ స్పష్టత ఇచ్చింది. అదే సమయంలో కొత్త కోచ్ ఎంపిక, రాబోయే ఐపీఎల్ వ్యూహాలపై కూడా కీలక సమాచారం వెలువడింది. చెన్నై సూపర్ కింగ్స్ ఫ్రాంచైజీలో వాటాలను కొనుగోలు చేయడానికి ధోనీ ఆసక్తి చూపించారని, అయితే ఆయన పెట్టిన షరతులకు యాజమాన్యం అంగీకరించలేదని కొన్ని వార్తలు హల్‌చల్ చేశాయి. ఈ ప్రచారంపై సీఎస్కే పెద్ద అధికారి ఒకరు తీవ్రంగా స్పందించారు. ధోనీ నుంచి అలాంటి ప్రతిపాదన ఏది తమ వద్దకు రాలేదని, ఆయనతో దీనిపై ఎలాంటి చర్చలు జరగలేదని స్పష్టం చేశారు. ఎన్ శ్రీనివాసన్‌తో ఆయన వ్యక్తిగతంగా మాట్లాడారో లేదో తమకు తెలియదని వివరించారు. గతంలో సీఎస్కే షేర్లు ప్రైవేట్ విక్రయానికి అందుబాటులో ఉన్న సమయంలో ధోనీ కొన్ని షేర్లను కొనుగోలు చేసిన మాట నిజమేనని ఫ్రాంచైజీ వర్గాలు వెల్లడించాయి. ఈ షేర్లు బహిరంగ మార్కెట్లో విక్రయించబడవు కాబట్టి ప్రైవేట్‌గానే కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ధోనీ వద్ద లక్షకు పైగా షేర్లు ఉన్నప్పటికీ, మొత్తం ఫ్రాంచైజీ వాటాతో పోలిస్తే అది చాలా చిన్న భాగం మాత్రమే. ప్రస్తుతం శ్రీనివాసన్ కుటుంబం వద్దే 55 శాతానికి పైగా ప్రైవేట్ వాటాలు భద్రంగా ఉన్నాయి. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ధోనీ సెప్టెంబర్ 22 నాటికి భారత్‌కు తిరిగి రానున్నారు. ఆయన స్వదేశానికి చేరుకున్న వెంటనే ఐపీఎల్ 2027 వేలానికి సంబంధించి, అలాగే ఆటగాళ్ల ట్రేడింగ్, బదిలీలపై సీఎస్కే యాజమాన్యం ఒక కీలక సమావేశం నిర్వహించనుంది. ప్రధానంగా సీఎస్కే కొత్త హెడ్ కోచ్ ఎంపికలో ధోనీ పాత్ర అత్యంత కీలకం కానుంది. ఒక విదేశీ దిగ్గజ ఆటగాడిని కోచ్‌గా నియమించే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. అభిమానుల్లో ఎన్నో సందేహాలు ఉన్నప్పటికీ ధోనీ, సీఎస్కే బంధం ఎప్పటిలాగే బలంగా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో జరగబోయే సీఎస్కే సమావేశం తర్వాత కొత్త కోచ్ ఎవరనే దానిపై పూర్తి స్పష్టత రానుంది.




# 309 ఇన్నింగ్స్‌ల్లో 69వ అర్ధశతకం

రెడ్ బాల్ క్రికెట్‌లో ఇంగ్లాండ్ రన్‌మెషీన్ జో రూట్ తన సూపర్ ఫామ్ కొనసాగిస్తూ సరికొత్త చరిత్ర సృష్టించాడు. టెస్టు క్రికెట్ చరిత్రలోనే అత్యధిక అర్ధశతకాలు సాధించిన బ్యాటర్‌గా టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ పేరిట ఉన్న ఆల్‌టైమ్ వరల్డ్ రికార్డును రూట్ బద్దలు కొట్టాడు. ఎడ్జ్‌బాస్టన్‌లో పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో హాఫ్ సెంచరీ బాదడం ద్వారా రూట్ తన కెరీర్‌లో 69వ టెస్టు ఫిఫ్టీని నమోదు చేసుకున్నాడు. సచిన్ టెండూల్కర్ 329 ఇన్నింగ్స్‌ల్లో 68 ఫిఫ్టీలు సాధించగా, రూట్ కేవలం 309 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ మార్కును దాటేశాడు. ఈ ఇన్నింగ్స్‌తో జో రూట్ మరో భారీ మైలురాయిని చేరుకున్నాడు. ఎడ్జ్‌బాస్టన్ మైదానంలో 1000 ప్లస్ టెస్టు పరుగులు పూర్తి చేసిన తొలి బ్యాటర్‌గా చరిత్ర పుటలకెక్కాడు. ఒకే వేదికపై నిలకడగా పరుగులు రాబడుతూ ప్రత్యర్థి బౌలర్లకు సింహస్వప్నంగా మారిన రూట్, ఈ మైదానంలో ఇంగ్లాండ్‌కు అనేక చారిత్రాత్మక విజయాలను అందించడంలో కీలక పాత్ర పోషించాడు. నాలుగు వేర్వేరు క్రికెట్ వేదికల్లో 1000 కంటే ఎక్కువ టెస్టు పరుగులు సాధించిన ప్రపంచంలోనే మూడో క్రికెటర్‌గా జో రూట్ నిలిచాడు. గతంలో లార్డ్స్ (2203 రన్స్), మాంచెస్టర్ (1128 రన్స్), ది ఓవల్ (1050 రన్స్) మైదానాల్లో వెయ్యికి పైగా పరుగులు చేసిన రూట్, ఇప్పుడు ఎడ్జ్‌బాస్టన్ (1000ం రన్స్)ను కూడా ఆ జాబితాలో చేర్చాడు. క్రికెట్ చరిత్రలో దక్షిణాఫ్రికా దిగ్గజం జాక్వెస్ కల్లిస్, ఆస్ట్రేలియా గ్రేట్ రికీ పాంటింగ్ మాత్రమే ఈ ఘనత సాధించగా, ఇప్పుడు రూట్ వారి సరసన నిలిచాడు.కాగా పాకిస్థాన్‌తో జరిగిన మూడో టెస్టులో ఇంగ్లాండ్.. 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. దీంతో మూడు టెస్టుల సిరీస్‌ను 3-0తో క్లీన్ స్వీప్ చేసింది. ఇక ఇంగ్లాండ్, పాకిస్థాన్ టెస్ట్ సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా ఇంగ్లాండ్‌కు చెందిన ఓలీ రాబిన్సన్, పాక్ పేసర్ మహమ్మద్ అబ్బాస్ నిలిచారు.

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthaminagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.

# సంస్కరణలను తీసుకువచ్చే దిశగా చర్యలు

### దేశ పన్ను వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాం

### కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్

**న్యూఢిల్లీ**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ పన్ను వ్యవస్థను మరింత బలోపేతం చేయడంతో పాటు సంస్కరణలను తీసుకువచ్చే దిశగా చర్యలు తీసుకుని రావాల్సిన అవసరం ఉందని అన్నారు. పన్ను నిబంధనలలో మార్పుల కోసం వ్యక్తిగత ప్రయోజనాల ఆధారంగా కాకుండా వ్యవస్థకు ఉపయోగపడే రీతిలో విశ్లేషణాత్మక ప్రతిపాదనలతో ముందుకు రావాలని సూచించారు. బెంగళూరులో ఇంటర్నేషనల్ ట్యాక్స్ రీసెర్చ్ అండ్ అనాలిసిస్ ఫౌండేషన్ 8వ అంతర్జాతీయ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రసంగించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న కొన్ని నిబంధనల వల్ల కొందరు పన్ను చెల్లింపుదారులకు ప్రయోజనం కలుగుతోందని అన్నారు. అయినప్పటికీ.. ఈ నిబంధనలు పన్ను వ్యవస్థ సమర్థతను దెబ్బతీసేలా ఉంటే వాటిని తొలగించాలనే గళాన్ని వినిపించే వాళ్లు ఇప్పుడు అవసరం అయ్యారని వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థకు, పన్నుల వసూళ్ల రంగానికి దీర్ఘకాలికంగా ప్రయోజనం చేకూర్చే అంశాలపైనే ప్రతి ఒక్కరూ ప్రధానంగా దృష్టి సారించాలని నిర్మల సీతారామన్ చెప్పారు. పన్ను నిబంధనల సవరణలపై ప్రతిపాదనలు చేసేటప్పుడు పూర్తి సమాచారంతో కూడిన నివేదికలను సమర్పించాలని కోరారు. ఏదైనా నిబంధన వల్ల పన్ను చెల్లింపుదారులపై అదనపు భారం పడుతుంటే, దాని వల్ల ఎంతమంది ప్రభావితమవుతున్నారు, ఎంత సమయం, వ్యయం వృథా అవుతుందనే వివరాలను గణాంకాలతో సహా నిరూపించాలని కోరారు. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలు ఏమిటో కూడా ప్రతిపాదించాలని, ఈ మార్పుల వల్ల ప్రభుత్వ ఆదాయంపై పడే ప్రభావాన్ని నిశితంగా అంచనా వేయాలని నిర్మల సీతారామన్ పేర్కొన్నారు. వీటి వల్ల ఎవరికి ప్రయోజనం కలుగుతుంది, పన్ను పరిధి ఏ మేరకు ప్రభావితమవుతుంది, పన్నుల నిర్వహణపై ఎలాంటి ఫలితాలు ఉంటాయనే విషయాన్ని సమగ్రంగా విశ్లేషించడం ఎంతైనా అవసరమని వివరించారు. కేంద్ర ప్రభుత్వం పన్ను విధానాలను సరళీకరిస్తూనే, దేశ ఆర్థిక వృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటోందని గుర్తుచేశారు. నిబంధనల మార్పు ఒక వర్గానికి మాత్రమే కాకుండా, మొత్తం ఆర్థిక రంగానికి మేలు చేసేలా ఉన్నప్పుడే నిజమైన సంస్కరణలు సాధ్యమవుతాయని అభిప్రాయపడ్డారు. పన్నుల పరిధిని విస్తృతం చేస్తూనే, విధానపరమైన అడ్డంకులను తొలగించడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారు.

# సెమీకండక్టర్ రంగానికి రెడ్ కార్పెట్..

### పరిశ్రమకు పూర్తి స్థాయిలో సహకారం అందిస్తాం

### సింగపూర్ ప్రతినిధులతో సీఎం కీలక భేటీ

### సుముఖత వ్యక్తం చేసిన సింగపూర్ బృందం

**హైదరాబాద్,**

భవిష్యత్తు ప్రపంచ సాంకేతిక రంగాన్ని, కృత్రిమ మేధస్సు విప్లవాన్ని శాసించబోతున్న సెమీకండక్టర్ రంగానికి తెలంగాణ ప్రభుత్వం రెడ్ కార్పెట్ పరుస్తోంది. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా హైదరాబాద్‌ను తీర్చిదిద్దే వ్యూహంలో భాగంగా, రాష్ట్రంలో సెమీకండక్టర్ పరికరాలు, చిప్ డిజైనింగ్, తయారీ పరిశ్రమలను పెద్ద ఎత్తున ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సన్నద్ధమైంది. ఈ బృహత్తర ప్రణాళికలో భాగంగా, తెలంగాణలో సెమీకండక్టర్ల పరిశ్రమను ఏర్పాటు చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు సింగపూర్ బృందం ప్రకటించింది. శాసనసభలో సీఎం రేవంత్ రెడ్డితో సింగపూర్ వాణిజ్య, పరిశ్రమల మంత్రిత్వ శాఖ శాశ్వత కార్యదర్శి (ఇంధన, వాణిజ్య విభాగం) అగస్టిన్ లీ నేతృత్వంలోని బృందం భేటీ అయి విస్తృతంగా చర్చలు జరిపింది. రాష్ట్రంలో అత్యాధునిక మౌలిక వసతులు అందుబాటులో ఉన్నాయని, ప్రపంచ స్థాయి సెమీకండక్టర్ పరిశ్రమలకు పూర్తి స్థాయిలో అనుమతులు, సబ్సిడీలు, సహకారాన్ని అందిస్తామని ఈ సందర్భంగా సీఎం హామీ ఇచ్చారు. హైదరాబాద్‌ను కేవలం పర్యాటక రంగంలోనే కాకుండా అంతర్జాతీయ నాలెడ్జ్ హబ్‌గా మారుస్తున్నామని స్పష్టం చేశారు. నెట్–జీరో కార్బన్ విధానంతో నిర్మిస్తున్న భారత్ ఫ్యూచర్ సిటీ, తొలిదశ మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, నైట్ ఎకానమీ ప్రణాళికలను సింగపూర్ బృందానికి వివరించారు. ఇప్పటికే హార్వర్డ్, ఆక్స్‌ఫర్డ్, ఎంఐటీ, లండన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ వంటి ప్రపంచ ప్రఖ్యాత విశ్వవిద్యాలయాలు తమ ఆఫ్–షోర్ క్యాంపస్‌లను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు సూత్రప్రాయంగా అంగీకరించాయని ముఖ్యమంత్రి వెల్లడించారు. రాబోయే డిసెంబరు నెలలో ఫ్యూచర్ సిటీలో నిర్వహించనున్న 'తెలంగాణ గ్లోబల్ సమ్మిట్'కు సింగపూర్ బృందాన్ని సీఎం అధికారికంగా ఆహ్వానించారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ సలహాదారు రామకృష్ణారావు కూడా పాల్గొన్నారు.

# భారీగా పెరిగిన ఎంబీబీఎస్ సీట్లు

### కొత్తగా 1,010 సీట్లు అందుబాటులోకి

### 10,450కి చేరిన మొత్తం సీట్ల సంఖ్య

**హైదరాబాద్,**

తెలంగాణ వైద్య విద్యలో మరో కీలక ముందడుగు పడింది. రాష్ట్రంలో కొత్తగా 1,010 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి వచ్చాయి. దీంతో 2026--27 విద్యా సంవత్సరానికి రాష్ట్రంలోని 66 మెడికల్ కాలేజీల్లో మొత్తం ఎంబీబీఎస్ సీట్ల సంఖ్య 10,450కి చేరింది. దేశవ్యాప్తంగా మెడికల్ సీట్ల వివరాలతో మెడికల్ అసెస్‌మెంట్ అండ్ రేటింగ్ బోర్డు శుక్రవారం విడుదల చేసిన సీట్ మ్యాట్రిక్స్‌లో ఈ వివరాలు వెల్లడయ్యాయి. తాజా పెంపుతో అత్యధిక ఎంబీబీఎస్ సీట్లు ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఐదో స్థానానికి చేరింది. రాష్ట్రంలో ప్రస్తుతం 36 ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 4,400 సీట్లు ఉన్నాయి. వీటిలో 4,290 సీట్లు గత సీట్లకు రెన్యువల్ కాగా.. కొత్తగా మరో 110 సీట్లు పెరిగాయి. మహబూబ్‌నగర్, సిద్దిపేట ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో 25 చొప్పున, నిజామాబాద్ ప్రభుత్వ మెడికల్ కాలేజీ, ఆదిలాబాద్ రిమ్స్‌లో 30 చొప్పున సీట్లు పెరిగాయి. రాష్ట్రంలోని 30 ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో మొత్తం 6,050 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులో ఉన్నాయి. ఇందులో 5,150 సీట్లు రెన్యువల్ కాగ.., కొత్తగా 900 సీట్లు చేరాయి. కొత్తగా ఏర్పాటైన రాజరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్‌లో 150 సీట్లు కేటాయించారు. మిగిలిన సీట్లు ఇప్పటికే ఉన్న పలు ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో సీట్ల పెంపు ద్వారా అందుబాటులోకి వచ్చాయి. కొత్త సీట్లతో రాష్ట్రంలో వైద్య విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థులకు మరిన్ని అవకాశాలు లభించనున్నాయి. ముఖ్యంగా ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య, సీట్ల సామర్థ్యం పెరుగుతున్న నేపథ్యంలో వైద్య విద్యను జిల్లాల స్థాయికి విస్తరించే ప్రయత్నాలకు ఇది మరింత ఊతమివ్వనుంది. ఎయిమ్స్, జిప్‌మర్ వంటి జాతీయ ప్రాధాన్యం ఉన్న సంస్థలను మినహాయిస్తే దేశవ్యాప్తంగా 836 మెడికల్ కాలేజీల్లో 1,40,214 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. ఇందులో 445 ప్రభుత్వ కాలేజీల్లో 63,971 సీట్లు, 391 ప్రైవేట్ కాలేజీల్లో 76,243 సీట్లు ఉన్నాయి. కొత్త కాలేజీలు, సీట్ల పెంపు ద్వారా ఈ ఏడాది దేశవ్యాప్తంగా 13,186 సీట్లు అదనంగా అందుబాటులోకి వచ్చాయి. మరో 1,27,028 సీట్లు రెన్యువల్ అయ్యాయి. దేశంలో 15,745 సీట్లతో కర్ణాటక మొదటి స్థానంలో ఉంది. ఉత్తరప్రదేశ్ 14,400, తమిళనాడు 14,299, మహారాష్ట్ర 13,249 సీట్లతో తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో 40 మెడికల్ కాలేజీల్లో మొత్తం 7,615 ఎంబీబీఎస్ సీట్లు ఉన్నాయి. మెడికల్ కాలేజీలు తమకు మంజూరైన సీట్ల మేరకే అడ్మిషన్లు ఇవ్వాలని జాతీయ వైద్య కమిషన్ స్పష్టం చేసింది. ఒక్క సీటు అదనంగా భర్తీ చేసినా ఎన్ఎంసీ చట్టం–2019 ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది. అవసరమైతే క్రిమినల్ చర్యలతోపాటు జరిమానాలు విధించే అవకాశం ఉందని తెలిపింది. కౌన్సెలింగ్ కమిటీలు కూడా అనుమతించిన సీట్లకు మించి ప్రవేశాలు కల్పించకూడదని స్పష్టం చేసింది. కొత్తగా అనుమతి పొందిన లేదా సీట్లను పెంచుకున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీలు ఏడు రోజుల్లోగా ఎంఏఆర్‌బీ డైరెక్టర్ పేరిట ఎలక్ట్రానిక్ బ్యాంక్ గ్యారంటీ సమర్పించాలని స్పష్టం చేసింది.

# శ్రీవారి భక్తులకు స్కైవాక్ బ్రిడ్జి

### మరింత మెరుగైన సేవలు అందిస్తాం

### తిరుమలను అభివృద్ధి చేయాలన్నదే లక్ష్యం

### తిరుమల కొండల్లో 89.5 శాతం గ్రీన్ కవర్

### ఎస్వీ మ్యూజియం ను ఆధునీకరించాం

### టీసీఎస్ ట్రస్ట్ రూ.104 కోట్లతో ఆధునీకరణ

### ప్రతీ భక్తుడికీ ఎల్ఐసీతో భీమా కల్పిస్తాం

### ఆధార్ బేస్డ్ ఆన్ లైన్ భీమా రూపకల్పన

### ముఖ్యమంత్రి చంద్రబాబు కీలక ప్రకటన

### టీటీడీ కార్యక్రమాలను ప్రారంభించిన సిఎం

### టీటీడీ పైన సిఎం ఉన్నత స్థాయి సమీక్ష

**అమరావతి,**

తిరుమల భక్తుల కోసం సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేసారు. తిరుమలలో భక్తులకు మరింత మెరుగైన సేవలు, సౌకర్యాలు అందించే లక్ష్యంతో టీటీడీ చేపట్టిన పలు వినూత్న కార్యక్రమాలను ప్రారంభించారు. టీటీడీ పైన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. శ్రీవాణి నిధులతో ఆలయాల నిర్మాణం పైన సూచనలు అందించారు. అదే విధంగా శ్రీవారి సేవకుల సేవల విస్తరణ పైనా చర్చ జరిగింది. ఇక.. తిరుపతిలో స్కై వాక్ నిర్మాణం పైన చంద్రబాబు స్పష్టత ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు బ్రహ్మోత్సవాల వేళ శ్రీవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఇదే సమయంలో తిరుమల హీలింగ్ అండ్ డివోషన్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్, దుర్లభ దర్శన్ వీఆర్ అనుభవం, ఎలక్ట్రిక్ బస్సులు, శ్రీ వేంకటేశ్వర మ్యూజియం, నందకం యాప్, భక్తులకు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం ప్రారంభించారు. టీటీడీ సమీక్ష వేళ పలు నిర్ణయాలు తీసుకున్నారు. అందు లో భాగంగా తిరుపతిలో భక్తులు మరియు పాదచారుల సౌకర్యార్థం రైల్వే స్టేషన్ – బస్టాండ్ మధ్య నూతనంగా "స్కైవాక్" బ్రిడ్జ్ నిర్మాణానికి ప్రతిపాదనల పైన చర్చించారు. అందుబాటులోకి తెచ్చే విధంగా యాక్షన్ ప్లాన్ ఖరారు చేసారు. పవిత్రమైన దివ్యక్షేత్రంగా తిరుమలను అభివృద్ధి చేయాల నే లక్ష్యంతో పనిచేస్తున్నామని చంద్రబాబు చెప్పారు. 89.5 శాతం గ్రీన్ కవర్ తిరుమల కొండల్లో ఉందిని.. గతంలో ఏర్పాటు చేసిన ఎస్వీ మ్యూజియం ను ఆధునీకరించి పునః ప్రారంభం చేశామని వెల్లడించారు. శ్రీవారి వైభవం, తిరుమల చరిత్ర, పురాణ గాథలు, శ్రీవారి పరిణయం లాంటి అంశాలను ప్రదర్శించేలా మ్యూజిఎంలో ఏర్పాటు చేశామని చెప్పారు. కాగా, భక్తులు అందరికీ అర్థం అయ్యేలా వివిధ అంశాలను ఏర్పాటు చేశారు. టీసీఎస్ ట్రస్ట్ రూ.104 కోట్లతో ఈ మ్యూజియంను ఏర్పాటు చేశారు. వచ్చే ఐదేళ్ల పాటు ఈ మ్యూజియం నిర్వహణను కూడా ఆ ట్రస్టుకే అప్పగించాలని నిర్ణయించామన్నారు. ప్రతీ భక్తుడికీ ఎల్ఐసీ తో వారికి రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించేలా ఈ భీమా వర్తింప చేస్తారని చెప్పుకొచ్చారు. వైకుంఠం క్యూ కాంప్లెక్సు1 లో దుర్లభ్ దర్శన్ పేరిట ఓ హీలింగ్ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శ్రీవారి వైభవం, ఆలయ చరిత్రను ఇతర అంశాలను వివరించేలా ఈ ఎక్స్ పీరియన్స్ సెంటర్ ఏర్పాటు అయ్యిందని వివరించారు. తిరుమలలో భక్తుల రాకపోకల కోసం 32 ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులోకి వచ్చాయన్నారు. శ్రీవాణి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో 5 వేల దేవాల యాలను నిర్మించాలన్నది ఆలోచనగా వెల్లడించారు. శ్రీవారి సేవకులను కూడా ఈ ఆలయాలకు అనుసంధానించేలా కార్యక్రమం చేపడతామని ప్రకటించారు. నియోజకవర్గ కేంద్రాలు, ఇతర ప్రాంతాల్లో శ్రీవారి ఆలయాలు




కలిసి భీమా కల్పించాలని టీటీడీ నిర్ణయించింది. ఆధార్ బేస్డ్ ఆన్ లైన్ భీమా చేయాలని నిర్ణయించామని వివరించారు. ఎవరైనా భక్తులు దురదృష్ట వశాత్తూ ఇక్కడ మృతి చెందితే ఏర్పాటు చేస్తామని చెప్పారు. మొత్తం ఆరు కార్యక్రమాల ద్వారా తిరుమల అభివృద్ధిని భక్తుల భాగస్వామ్యంతో చేపడతామని చంద్రబాబు వెల్లడించారు.

# ధరణి పోర్టల్ తో వేలాది ఎకరాలు చెర

**హైదరాబాద్,**

తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు భూముల వ్యవహారం హాట్‌టాపిక్‌గా మారింది. ముఖ్యంగా 22ఏ నిషేధిత భూముల జాబితా అంశం అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధానికి దారితీసింది. 22ఏకారణంగా రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని, భూముల రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయని, ప్రభుత్వ ఆదాయానికి గండి పడిందని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. అయితే ఈ ఆరోపణలను కాంగ్రెస్ తీవ్రంగా ఖండిస్తోంది. తాజాగా అసెంబ్లీలో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గణాంకాలతో బీఆర్ఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 22ఏ అంశంపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని టార్గెట్ చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రియల్ ఎస్టేట్ రంగం గణనీయంగా అభివృద్ధి చెందిందని, భూముల విలువలు భారీగా పెరిగాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుత ప్రభుత్వ విధానాల వల్ల రియల్ ఎస్టేట్ రంగంపై ప్రతికూల ప్రభావం పడుతోందని విమర్శించారు. ఈ ఆరోపణలకు అసెంబ్లీ వేదికగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమాధానమిచ్చారు. 22ఏ కారణంగా రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ రాబడి తగ్గిపోయాయన్న ప్రచారంలో వాస్తవం లేదని స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించిన గణాంకాలను వెల్లడించారు. మంత్రి అసెంబ్లీకి తెలిపిన వివరాల ప్రకారం.. 2025 ఏప్రిల్, మే, జూన్, జులై, ఆగస్టు ఐదు నెలల కాలంలో రాష్ట్రంలో మొత్తం 4,90,478 డాక్యుమెంట్లు రిజిస్టర్ అయ్యాయన్నారు. అదే ఐదు నెలల కాలాన్ని 2026లో పరిశీలిస్తే 5,10,273 డాక్యుమెంట్లు రిజిస్టర్ అయినట్లు తెలిపారు. అంటే గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 19,795 డాక్యుమెంట్లు అదనంగా రిజిస్టర్ అయ్యాయని మంత్రి వివరించారు. ఇక రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి వచ్చిన ఆదాయాన్ని పరిశీలించినా తగ్గుదల కనిపించలేదని మంత్రి పొంగులేటి తెలిపారు. 2025లో ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు ఐదు నెలల్లో రూ.6,216 కోట్ల ఆదాయం వచ్చినట్లు చెప్పారు. అదే 2026లో ఐదు నెలల కాలంలో రూ.7,575 కోట్ల ఆదాయం సమకూరిందని వెల్లడించారు. అంటే గత ఏడాదితో పోలిస్తే రూ.1,359 కోట్ల అదనపు ఆదాయం వచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ గణాంకాలను ప్రస్తావిస్తూ 22ఏ వల్ల రిజిస్ట్రేషన్లు, ఆదాయం తగ్గిపోయాయన్న బీఆర్ఎస్ ఆరోపణలను మంత్రి పొంగులేటి తిప్పికొట్టారు. వాస్తవ పరిస్థితిని గణాంకాలే చెబుతున్నాయని స్పష్టం చేశారు. మరోవైపు 22ఏ నిషేధిత భూముల జాబితా విషయంలో మాత్రం రాజకీయ వాదోపవాదాలు కొనసాగాయి. భూముల రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూముల పరిరక్షణ, రియల్ ఎస్టేట్ రంగం, సామాన్యుల భూ హక్కులు వంటి అంశాలు ఈ వివాదంతో ముడిపడి ఉన్నాయి. దీంతో 22ఏ అంశం కేవలం రెవెన్యూ వ్యవహారంగా కాకుండా తెలంగాణ రాజకీయాల్లో కీలకమైన రాజకీయ అంశంగా మారింది. మరోవైపు తెలంగాణ శాసనసభ సాక్షిగా రాష్ట్రంలో నెలకున్న భూ సమస్యలు, 22ఏ నిబంధనలు , ధరణి అక్రమాలపై రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ధరణి పోర్టల్ ను అడ్డుపెట్టుకుని గత పాలకులు లక్షలాది ఎకరాలను చెరబట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు అసెంబ్లీ సాక్షిగా వారి బండారం బయటపడుతుండటంతోనే సభ నుంచి తప్పించుకొని తిరుగుతున్నారని విమర్శించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణను స్వప్రయోజనాల కోసం వాడుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదేళ్లలో కేసీఆర్ కుటుంబం, వాళ్ల బంధువులు మాత్రమే బాగుపడ్డారని అన్నారు. అలాగే ధరణి తప్పిదాలతో వందల మంది రైతుల ఆత్మహత్యలు చేసుకున్నారని తెలిపారు. తెలంగాణలోని దాదాపు 2.49 కోట్ల ఎకరాల భూమిని తమ సొంత ఆస్తిగా భావించి గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ధరణి పోర్టల్ నిర్వహణను దివాలా తీసిన ఒక విదేశీ కంపెనీకి అప్పగించారని దుయ్యబట్టారు. ధరణి పోర్టల్ పై ఉన్న నియంత్రణను దుర్వినియోగం చేస్తూ అర్ధరాత్రి సమయాల్లో రిజిస్ట్రేషన్లు చేశారని కీలక ఆరోపణలు చేశారు. ప్రజల ఆస్తులను పరిరక్షించడమే రెవెన్యూ సంస్కరణల ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. శాసనసభలో 22ఏ నిషేధిత భూముల అంశంపై జరిగిన స్వల్పకాలిక చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి చట్టం ఆశామాషీగా తీసుకురాలేదని.. దాదాపు 18 రాష్ట్రాల్లోని అధికారులు అధ్యయనం చేశాక..ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించిన తర్వాతే భూ భారతికి రూపకల్పన చేశామని స్పష్టం చేశారు. భూభారతి ఎన్ ఐసి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలోనే పారదర్శకంగా నడుస్తుందని తెలిపారు. అలాగే 22ఏ నిషేధిత భూముల అంశంపై మాట్లాడుతూ.. 2023 నాటికి 22 ఏ జాబితాలో కోటి 2 లక్షల 52 వేల 690 ఎకరాలకు సంబంధించిన వివరాలను సభ ముందు ఉంచారు మంత్రి పొంగులేటి. వీటిలో అటవీ, అసైన్డ్, ఇతర ప్రభుత్వ భూములకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 1995లో ఘట్కేసర్ రైల్వేస్టేషన్ భూమిని కూడా ఒకరికి రిజిస్ట్రేషన్ చేశారన్న మంత్రి పొంగులేటి, అలాంటి అక్రమాలు మళ్లీ జరగొద్దనే నిషేధిత భూముల జాబితా తెచ్చారన్నారు. మళ్లీ కేసీఆర్? హయంలో 2016లో కొత్తగా జీవో 121 జారీ చేశారని చెప్పారు. జీవో 121 తీసుకువచ్చి చాలామంది రైతులను నిషేధిత జాబితాలో చేర్చారని ఆరోపించారు. తమ




ప్రభుత్వం కొత్తగా నిషేధిత జాబితాలో ఒక్క ఎకరమూ చేర్చలేదని శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రజల ఆస్తుల పరిరక్షణే రెవెన్యూ సంస్కరణల లక్ష్యమని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. నిషేధిత జాబితాలో ఉండకూడని భూములు కొన్ని ఆనాటి నుంచి ఉన్నాయని పొంగులేటి వివరించారు. బీఆర్ఎస్ హయాంలోనూ అదే కాపీని అప్‌లోడ్ చేశారన్నారు. దానిని అధికారులు ప్రింట్ తీసి మరోసారి అప్‌లోడ్ చేశారని వివరించారు. ఇక్కడే పొరపాటు జరిగిందని చెప్పారు. ఇది మొదటి నుంచీ జరిగిన పొరపాటని మంత్రి అసెంబ్లీలో వెల్లడించారు. ఉమ్మడి ఏపీ హయాం నుంచి వచ్చిన జీవోల ఆధారంగానే ఆ కాపీ రూపొందిందని పొంగులేటి గుర్తు చేశారు. గతంలో కొన్ని భూములను ప్రభుత్వం విక్రయించడం, ప్లాట్లు చేసి ఇవ్వడం జరిగిందని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. విక్రయించిన భూములను అధికారులు పొరపాటున 22ఏలో చేర్చారన్నారు. అధికారులు చేసిన పొరపాటును యుద్ధప్రాతిపదికన సరిదిద్దుతున్నామని చెప్పారు. నిషేధిత జాబితా నుంచి గతంలోనే తొలగిస్తూ ఇచ్చిన జీవో చూపితే వెంటనే తొలగిస్తున్నామన్నారు. ఒక్కరోజులోనే మ్యుటేషన్ చేయటం వల్ల ఎన్నో అక్రమాలు జరిగాయన్న పొంగులేటి, ధరణి పోర్టల్‌లో 80 మాడ్యూల్స్ పెట్టి పేద రైతులను తీవ్రంగా ఇబ్బంది పెట్టారని మండిపడ్డారు. ఇప్పుడు భూభారతి చట్టంలో 80 మాడ్యూల్స్‌కు బదులు కేవలం 5 మాడ్యూల్స్ పెట్టామన్నారు. ఈ ఏడాది ఆగస్టు 31 నాటికి మొత్తం 1,02,05,250 ఎకరాల భూములు నిషేధిత జాబితాలో ఉన్నాయని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సభకు వివరించారు. 22ఏలోని ప్రభుత్వ వ్యవసాయ భూములు 96,36,777 ఎకరాలు ఉన్నాయన్నారు. ప్రైవేటు వ్యవసాయ భూమి 3,73,930 ఎకరాలు ఉందని వివరించారు. వ్యవసాయేతర భూమి 1,94,543 ఎకరాలున్నట్లుగా సభలో వివరించారు. ఇవి కాకుండా ఎండోమెంట్ భూములు 5,12,792 ఎకరాలు ఉన్నట్లు చెప్పారు. బీఆర్ఎస్ దిగిపోయేనాటికి, ఇప్పటికి నిషేధిత జాబితాలోని భూమి 47,440 ఎకరాలు తగ్గిందని పొంగులేటి తెలిపారు. 23వేల ఎకరాల భూమిని నిషేధిత జాబితా నుంచి తొలగించి ప్రజలకు ఇచ్చామన్నారు. పాత జీవోల్లోని తప్పులను గుర్తించి మరో 20వేల ఎకరాలను 22ఏ జాబితా నుంచి తొలగించామని చెప్పారు. 22ఏ నుంచి తొలగించిన మొత్తం 47,440 ఎకరాల్లో ప్రతి ఎకరాకు లెక్కలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో తొలగించిన 23వేల ఎకరాలకు లెక్కలు లేవని కమిటీ చెప్పిందని పొంగులేటి గుర్తుచేశారు. కోట్ల మంది రైతుల వివరాలను విదేశీ సంస్థ అయిన టెరాసిస్ చేతిలో పెట్టారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మండిపడ్డారు. తాము అధికారంలోకి వచ్చాక, టెరాసిస్ సంస్థను తొలగించి కేంద్ర సంస్థ అయిన ఎన్ఐసీకి అప్పగించామన్నారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం 387 గ్రామాలకు నక్షలు లేవన్నారు. దాదాపు 125 ఏళ్ల తర్వాత గ్రామాల్లో సమగ్ర భూసర్వే చేపట్టామని పొంగులేటి తెలిపారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన గ్రామాల్లో ఇప్పటికే భూమి మొత్తం సర్వే చేసి రైతులకు పాసుపుస్తకాలు ఇచ్చామని తెలిపారు.వచ్చే ఏడాదిన్నరలోపు రాష్ట్రవ్యాప్తంగా భూసర్వే పూర్తి చేసి రైతులకు మేలు చేస్తామని స్పష్టం చేశారు. ధరణి పోర్టల్‌ను గుప్పిట్లో పెట్టుకొని, గత పాలకులు అర్ధరాత్రి వేళ రిజిస్ట్రేషన్లు చేసుకున్నారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలోని 2.49 కోట్ల ఎకరాలను తమ సొంత ఆస్తిలా గత పాలకులు భావించారని ఆక్షేపించారు. ధరణి పోర్టల్‌లో దొర్లిన తప్పులకు లక్షలాది రైతులు కార్యాలయాల చుట్టూ తిరిగారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ పోర్టల్‌లో తప్పుల నమోదు వల్ల వందల సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధరణి పోర్టల్‌కు లాక్ అనే సిస్టమ్ పెట్టి అందరి భూములపై నిఘా పెట్టారన్నారు.

# రంగారెడ్డి జిల్లాలో నేడు ఆయిల్‌పామ్ తొలి పంట కోత మహోత్సవం

**హాజరుకానున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కలెక్టర్ నారాయణ రెడ్డి**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఆయిల్‌పామ్ తొలి పంట కోత మహోత్సవాన్ని మంగళవారం (సెప్టెంబర్ 22న) కేశంపేట మండలం అల్వాల గ్రామంలో ఘనంగా నిర్వహించనున్నారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు భుజంగ రెడ్డి తన 6.5 ఎకరాల వ్యవసాయ భూమిలో 2023 అక్టోబర్ 26న నాటిన 371 ఆయిల్‌పామ్ మొక్కలు ప్రస్తుతం చేతికి వచ్చి తొలి దిగుబడికి సిద్ధమయ్యాయి. ఈ తోట నుంచి మొదటి విడతగా సుమారు ఒక టన్ను వరకు దిగుబడి లభించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన, లాభదాయక ఆదాయాన్ని అందించే ఉద్దేశంతో జిల్లా ఉద్యాన శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 4,531 ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలు విస్తరించాయి.ముఖ్యంగా 2025--26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 2,300 ఎకరాల లక్ష్యాన్ని అధిగమిస్తూ, ఇప్పటికే 829 మంది రైతులు ఏకంగా 2,671 ఎకరాల్లో సాగు చేసేందుకు తమ పేర్లను నమోదు చేసుకుని విశేష ఆసక్తి కనబరుస్తున్నారు.అల్వాల గ్రామంలోని భుజంగ రెడ్డి తోటలో జరగనున్న ఈ పంట కోత మహోత్సవ కార్యక్రమానికి షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి సురేష్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. వీరితో పాటు వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు, వాల్యూ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులతో నేరుగా ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని జిల్లా ఉద్యాన శాఖ కోరింది.

# సీఎం సన్నిహితుడి గెస్ట్‌హౌస్ దందాపై దుమారం: మహిళా పారిశ్రామికవేత్తకు వేధింపులు.. సర్కారుకు అగ్నిపరీక్ష!

తెలంగాణలో మహిళా పారిశ్రామికవేత్తల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా అధికార వర్గాల పేరిట సాగుతున్న 'గెస్ట్‌హౌస్ సంస్కృతి' పెను సంచలనం సృష్టిస్తోంది. న్యాయబద్ధంగా ప్రభుత్వ యాడ్స్ కాంట్రాక్టులు, పని అవకాశాల కోసం సంప్రదిస్తే.. సీఎం సన్నిహితుడినంటూ చెప్పుకునే ఓ వ్యక్తి మహిళా వ్యాపారవేత్తను గెస్ట్‌హౌస్‌కు రావాలంటూ వేధింపులకు గురిచేసిన ఉదంతం తీవ్ర దుమారం రేపుతోంది. మిథునా యాడ్స్ అధినేత్రి కె. శోభారెడ్డి ఎదుర్కొన్న ఈ అవమానకర ఘటనకు సంబంధించిన కాల్ రికార్డులు, ఆమె వెలిబుచ్చిన ఆవేదన సోషల్ మీడియా వేదికగా వైరల్ అవుతూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద పరీక్షగా మారింది.మహిళా సాధికారత, ఉచిత బస్సు ప్రయాణాలు, గృహజ్యోతి, స్వయం సహాయక బృందాల మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దుతామంటూ పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్న సర్కారు హయాంలో.. ధైర్యంగా వ్యాపార రంగంలోకి వచ్చిన ఓ మహిళా పారిశ్రామికవేత్తకే రక్షణ కరవైందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహిళలకు కేవలం ఉచిత ప్రయాణాలు కల్పిస్తే సరిపోదని, వారి గౌరవానికి, భద్రతకు సరైన రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనన్న వాదన బలంగా




వినిపిస్తోంది.ప్రభుత్వ ప్రకటనలు, కాంట్రాక్టుల కేటాయింపులు పారదర్శకంగా టెండర్లు, అధికారిక మార్గాల ద్వారా సచివాలయం లేదా సంబంధిత శాఖల కార్యాలయాల్లో జరగాల్సి ఉండగా, అనధికారికంగా గెస్ట్‌హౌస్‌లలో సమావేశాలు నిర్వహించడమేమిటని పౌర సమాజం ప్రశ్నిస్తోంది.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పేరు చెప్పుకుంటూ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ మధ్యవర్తిత్వపు చీకటి దందాలు నడుపుతున్న ఆ 'సన్నిహితుడు' ఎవరన్నది ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ అక్రమ సంస్కృతిపై బీఆర్‌ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ తీవ్రంగా స్పందిస్తూ, కాంగ్రెస్ ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మల్లు రవి తక్షణమే స్పందించి బాధిత మహిళకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వమంటే దళారులు, మధ్యవర్తుల అడ్డాగా మారకూడదని, ధైర్యంగా ముందుకు వచ్చిన మహిళా పారిశ్రామికవేత్తల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ప్రజా సంఘాలు, విపక్షాలు నినదిస్తున్నాయి. జీవో 68 అయినా, యాడ్స్ కాంట్రాక్టులైనా పారదర్శకతే కొలమానంగా ఉండాలని డిమాండ్ చేస్తున్నారు. మహిళా పారిశ్రామికవేత్త గొంతు నొక్కుతున్న ఈ వ్యవహారంలో ప్రభుత్వం మౌనం వీడి, నిజానిజాలను నిగ్గుతేల్చి తప్పు చేసిన వారిపై నిర్మొహమాటంగా చర్యలు తీసుకుంటుందా లేక రాజకీయ ప్రయోజనాల కోసం మిన్నకుండిపోతుందా అన్నది తేలాల్సి ఉంది.

# భారత్ భవిష్యత్ గనులు నగరాల్లోనే ఉన్నాయి: కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి




భారతదేశ భవిష్యత్ గనులు ఇకపై కేవలం భూగర్భంలోనే కాకుండా మన నగరాల్లోనూ విస్తరించి ఉన్నాయని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు.నగరాల్లో పేరుకుపోతున్న ఈ-వ్యర్థాలు (ఈ-వేస్ట్), వాడేసిన బ్యాటరీలు, నిరుపయోగమైన సోలార్ ప్యానెల్స్‌లోనే అత్యంత కీలకమైన ఖనిజ నిధులు నిక్షిప్తమై ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా పునరుద్ధరించడం ద్వారానే దేశం ఆత్మనిర్భరతను సాధించగలదని స్పష్టం చేశారు.కేంద్ర గనుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇండియాస్ క్రిటికల్ మినరల్స్ రీసైక్లింగ్ ఎకోసిస్టమ్ & సర్క్యులర్ ఎకానమీ' జాతీయ సదస్సులో కేంద్ర మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఒక్కో టన్ను వ్యర్థాల నుంచి కీలక ఖనిజాలను తిరిగి వెలికితీయడం ద్వారా స్వయం సమృద్ధిని సాధించవచ్చని, భవిష్యత్ పారిశ్రామిక, సాంకేతిక రంగాల ఇంధన భద్రతకు ఈ ప్రక్రియ ఎంతో కీలకమని వివరించారు.పర్యావరణ హితమైన సర్క్యులర్ ఎకానమీని బలోపేతం చేయడంలో రీసైక్లింగ్ వర్గాల పాత్ర అత్యంత ప్రాధాన్యమైనదని మంత్రి తెలిపారు. వ్యర్థాలను విలువైన సంపదగా మార్చేందుకు రీసైక్లింగ్ రంగ నిపుణులు, పారిశ్రామిక వర్గాలు మరింత భారీ ఎత్తున ముందుకు వచ్చి భాగస్వామ్యం కావాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# జూరాల డ్యాం వద్ద తీవ్ర ఉద్రిక్తత.. గులాబీ నేతల అరెస్టులు

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నుంచి పంటలకు తక్షణమే సాగునీటిని విడుదల చేయాలంటూ రైతుల ఆందోళనలకు మద్దతుగా బీఆర్‌ఎస్ చేపట్టిన నిరసన కార్యక్రమం ఉమ్మడి పాలమూరు జిల్లావ్యాప్తంగా తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. అన్నదాతల తరపున జూరాల డ్యాంపై మహాధర్నాకు గులాబీ పార్టీ పిలుపునివ్వడంతో అప్రమత్తమైన పోలీస్ యంత్రాంగం ఉదయం నుంచే భారీ బందోబస్తు మోహరించింది. ప్రాజెక్టు చుట్టూ దాదాపు 12 కిలోమీటర్ల మేర ఆంక్షలు విధించి, ఎక్కడికక్కడ చెక్‌పోస్టులు, బారికేడ్లు ఏర్పాటు చేయడంతో జూరాల పరిసర ప్రాంతాలన్నీ పోలీసు పహారాలోకి వెళ్లాయి. ధర్నాను భగ్నం చేసేందుకు పోలీసులు తెల్లవారుజాము నుంచే విస్తృత స్థాయిలో ముందస్తు అరెస్టుల పర్వానికి తెరలేపారు. మాజీ మంత్రులు డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిలతో పాటు మాజీ ఎమ్మెల్యేలు ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, బాసు హనుమంతునాయుడు తదితర ముఖ్య నేతలను పోలీసులు వారి నివాసాల్లోనే హౌస్ అరెస్ట్ చేశారు. ఈ క్రమంలో గృహ నిర్బంధాలను ఛేదించుకుని జూరాల ప్రాజెక్టు వైపు వెళ్లేందుకు యత్నించిన మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డిని పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర వాగ్వాదం చెలరేగింది. పోలీసులకు, బీఆర్‌ఎస్ కార్యకర్తలకు మధ్య తీవ్ర తోపులాట జరగడంతో పరిసరాల్లో హైటెన్షన్ వాతావరణం నెలకొంది. అనంతరం ఆయనను పోలీసులు అదుపులోకి తీసుకుని తరలించారు.

ప్రస్తుతం జూరాల ప్రాజెక్టులో 9 టీఎంసీల మేర నీరు అందుబాటులో ఉందని బీఆర్‌ఎస్ నేతలు స్పష్టం చేశారు. తాగునీటి అవసరాలకు కేవలం 2 టీఎంసీలు సరిపోతాయని, రిజర్వాయర్‌లో సరిపడా నిల్వలు ఉన్నప్పటికీ మిగిలిన 7 టీఎంసీల నీటిని ఎండుతున్న పంటలకు సాగునీరుగా ఎందుకు విడుదల చేయడం లేదని ప్రభుత్వాన్ని నిలదీశారు. రైతుల కష్టాలను గాలికొదిలేసి ప్రతిపక్ష నేతలను అక్రమ అరెస్టులతో అణచివేయాలని చూడటం దుర్మార్గమని మండిపడ్డారు. రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా జూరాల నుంచి వెంటనే కాల్వలకు సాగునీటిని విడుదల చేయాలని, లేనిపక్షంలో పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు.

**డ్యాం చుట్టూ పహారా**

బీఆర్‌ఎస్ ధర్నా నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచే సుకోకుండా జూరాల పరిసరాల్లో పోలీసులు భారీగా మోహరించా రు. డ్యాం వైపు వెళ్లే మార్గాల్లో తనిఖీలు చేపట్టి పరిస్థితిని పర్యవేక్షి స్తున్నారు. నేతల హౌస్ అరెస్టులు, పోలీసుల భారీ బందోబస్తు, కార్యకర్తలతో వాగ్వాదం ఉమ్మడి పాలమూరు జిల్లాలో చర్చనీ యాంశంగా మారాయి.

**సాగునీరు అడిగితే అరెస్టు చేస్తారా?:కేటీఆర్**

జూరాల ఆయకట్టుకు సాగు నీరిచ్చి పంటలు కాపాడాలని డిమాండ్ చేసిన ఉమ్మడి పాలమూరు జిల్లా బీఆర్‌ఎస్ నేతలను, రైతులను అక్రమంగా అరెస్టుచేయడం అత్యంత దుర్మార్గమైన చర్య అని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సి. లక్ష్మారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యేలను, బీఆర్‌ఎస్ పార్టీ నేతలందరినీ అక్రమంగా నిర్బంధించడం రేవంత్ రాక్షస మనస్తత్వానికి నిదర్శనం. అదేవిధంగా వందలాది రైతులను కూడా పోలీసులు అడ్డుకుని, నిర్బంధించడం రాష్ట్రంలో సాగుతున్న అణచివేతకు తాజా ఉదాహరణ అన్నారు.

# రాజధానిలో ఇందిరమ్మ ఇళ్లకు మళ్లీ లాటరీ?

**స్థానికేతరుల ఎంపికపై అధికారుల పునరాలోచన..**

**తప్పుల సవరణకు 25 వరకు అవకాశం**

రాజధాని నగరంలోని పలు నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో అధికారుల పునరాలోచన మొదలైంది.లాటరీ ద్వారా ఎంపికైన వారిలో సంబంధిత నియోజకవర్గాలకు చెందిన స్థానికులు తగిన సంఖ్యలో లేరని క్షేత్రస్థాయి పరిశీలనలో తేలడంతో, ఆయా ప్రాంతాల్లో మరోమారు లాటరీ నిర్వహించే దిశగా అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ప్రతి నియోజకవర్గంలో లాటరీ ద్వారా ఎంపిక చేసిన 600 మంది (480 మంది ప్రధాన జాబితా, 120 మంది వెయిటింగ్ లిస్టు) వివరాలపై క్షేత్రస్థాయి విచారణ పూర్తయింది.ఈ పరిశీలనలో ముఖ్యంగా ఖైరతాబాద్, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాల్లో నిర్మించనున్న ఇళ్ల సంఖ్యకు సరిపడా స్థానికులు ఎంపిక కాలేదని, ఇతర నియోజకవర్గాల వారే అధికంగా ఉన్నారని తేలింది. అత్యధిక దరఖాస్తులు నమోదైన కూకట్‌పల్లిలోనూ ఇతర ప్రాంతాల వారే జాబితాలో అధికంగా ఉన్నారంటూ స్థానిక ప్రజాప్రతినిధి అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకవేళ కూకట్‌పల్లిలోనూ స్థానికుల కోటా తగినంతగా లేదని తేలితే అక్కడ కూడా మళ్లీ లాటరీ తీయాలని అధికారులు భావిస్తున్నారు. భవిష్యత్తులో జరిగే లాటరీ ప్రక్రియలో సొంత నియోజకవర్గానికి చెందిన అర్హులైన దరఖాస్తులను మాత్రమే పరిగణనలోకి తీసుకోవాలని అధికారులు ప్రాథమికంగా నిర్ణయించారు.దరఖాస్తు చేసుకునే సమయంలో పొరపాటున నియోజకవర్గం వివరాలను తప్పుగా నమోదు చేసిన వారికి ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా సరిదిద్దుకునే సదుపాయం కల్పించింది. దరఖాస్తుదారులు తమ అప్లికేషన్ నంబరు, మొబైల్ లేదా ఆధార్ నంబర్‌తో లాగిన్ అయి ఈ నెల 25వ తేదీలోపు వివరాలను సరిచేసుకోవచ్చని అధికారులు స్పష్టం చేశారు. మరోవైపు, ఇళ్లకు ఎంపిక కాని వారికి దరఖాస్తు సమయంలో డిపాజిట్ చేసిన రూ.10 వేల మొత్తాన్ని వాపసు చేసే ప్రక్రియ కొన్ని ప్రాంతాల్లో మొదలైనప్పటికీ, లబ్ధిదారుల జాబితా ఇంకా కొలిక్కిరాని నియోజకవర్గాల్లో పూర్తి స్పష్టత వచ్చే వరకు రీఫండ్ ఆలస్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇందిరమ్మ ఇండ్ల టవర్లకు ఇప్పటికే అర్హత సాధించిన దరఖాస్తుదారులకు తెలంగాణ హౌసింగ్ బోర్డు (టీజీహెచ్‌బీ) సోమవారం నుంచి అధికారిక అలాట్‌మెంట్ పత్రాలను జారీ



చేయడం ప్రారంభించింది. లబ్ధిదారుల రిజిస్టర్డ్ మొబైల్ నంబర్లకు నేరుగా వాట్సాప్, ఎస్ఎంఎస్ ద్వారా ఈ పత్రాలను పంపుతుండగా, టీజీహెచ్‌బీ అధికారిక వెబ్‌సైట్ నుంచి కూడా వీటిని నేరుగా డౌన్‌లోడ్ చేసుకునే వీలు కల్పించారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులపై రాష్ట్ర గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ నెల 30వ తేదీలోపు అత్యవసర ప్రాతిపదికన పారదర్శకమైన లక్కీ డ్రా ద్వారానే లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి వివరాలను పోర్టల్‌లో నమోదు చేయాలని స్పష్టం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయాలకు 5 నుంచి 7 కిలోమీటర్ల పరిధిలో నివసించే స్థానికులకే ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. అలాగే లబ్ధిదారులు గృహప్రవేశం చేసే నాటికి విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం తదితర మౌలిక వసతుల కల్పనలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని, జలమండలి, గ్రామీణ నీటి సరఫరా, విద్యుత్ శాఖల సమన్వయంతో అక్టోబర్ చివరి నాటికి పనులన్నీ పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

# దానం బాటలోనే కడియం?: స్టేషన్ ఘన్‌పూర్‌లో అనర్హత ప్రకంపనలు

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ వ్యవహారంలో న్యాయస్థానం ఇచ్చిన తీర్పుతో తెలంగాణ రాజకీయాల్లో పార్టీ ఫిరాయింపుల అంశం తీవ్ర ఉత్కంఠ రేపుతోంది. దానంపై అనర్హత వేటు పడటంతో, తదుపరి ప్రభావం స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిపై పడనుందనే ప్రచారం జోరందుకుంది. బీఆర్‌ఎస్ బీ-ఫామ్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలందరిలోనూ ఇప్పుడు అంతర్మథనం మొదలైనప్పటికీ, కడియం కేసులోని కొన్ని ప్రత్యేక పరిస్థితులు ఆయన భవిష్యత్తును రాష్ట్ర రాజకీయాల్లో కేంద్ర బిందువుగా మార్చాయి.
కడియం రాజకీయ ప్రస్థానం: వ్యూహాత్మక సమయస్ఫూర్తి
నాలుగు దశాబ్దాలకు పైగా విస్తరించిన కడియం శ్రీహరి రాజకీయ జీవితం ఎల్లప్పుడూ వ్యూహాత్మక ఎత్తుగడలకు ప్రతీకగా నిలిచింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కీలక మంత్రి పదవులు చేపట్టిన ఆయన, తెలంగాణ ఉద్యమం అనంతరం బీఆర్‌ఎస్ పార్టీలో చేరి ఉప ముఖ్యమంత్రిగా, విద్యాశాఖ మంత్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా విశేష సేవలందించారు.వివాదరహిత, పరిపాలనా దక్షత కలిగిన దళిత నేతగా గుర్తింపు తెచ్చుకున్న కడియం, ఏ పార్టీలో ఉన్నా తన స్వతంత్ర గళాన్ని, పట్టును నిలుపుకుంటూ వచ్చారు.2023 అసెంబ్లీ ఎన్నికల్లో స్టేషన్ ఘన్‌పూర్ నుంచి భారీ మెజార్టీతో విజయం సాధించిన ఆయన, మారుతున్న రాజకీయ సమీకరణాలను పసిగట్టి 2024 లోక్‌సభ ఎన్నికల వేళ కుమార్తె డాక్టర్ కావ్యతో కలిసి హస్తం గూటికి చేరారు.

**దానం పరిస్థితి కడియంకు ఎదురైతే?**

దానం నాగేందర్ కేసులో కోర్టు పరిగణనలోకి తీసుకున్న అంశాలకు, కడియం శ్రీహరి వ్యవహారానికి బలమైన సారూప్యతలు కనిపిస్తున్నాయి. బీఆర్‌ఎస్ టికెట్‌పై గెలిచిన దానం కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపీ ఎన్నికల్లో బరిలోకి దిగడంపై అనర్హత కొరడా పడింది. కడియం శ్రీహరి స్వయంగా పోటీ చేయక పోయినా, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకుని వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా తన కుమార్తె కావ్య నామినేషన్ పత్రాలపై స్వయంగా సంతకం చేయడం, పార్టీ కండువా కప్పుకుని బహిరంగ సభల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించడం న్యాయపరంగా బలమైన ఆధారాలుగా మారాయి. ఒకవేళ న్యాయస్థానం దానం కేసు మార్గదర్శకాలనే ఇక్కడ కూడా వర్తింపజేస్తే, కడియం శ్రీహరి ఎమ్మెల్యే పదవి రద్దయి స్టేషన్ ఘన్‌పూర్ స్థానం ఖాళీ కావడం లాంఛనమే అవుతుంది. ఇది ఆయన నాలుగు దశాబ్దాల రాజకీయ



చరిత్రలో అనర్హత ఎదుర్కొన్న తొలి సందర్భం కావచ్చు.

**ప్రస్తుత పరిస్థితుల్లో కడియం శ్రీహరి భవిష్యత్ రాజకీయ ముఖచిత్రం**

ఈ పరిణామం కేవలం ఒక ఎమ్మెల్యే పదవి రద్దుకే పరిమితం కాకుండా, రాష్ట్ర రాజకీయాల ముఖచిత్రాన్ని సమూలంగా మార్చే సంకేతాలను ఇస్తోంది. ఒక అడుగు ముందుకేసి చూస్తే, ఈ పరిస్థితి తెచ్చే ప్రధాన మార్పులివీ,రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ అమలుపై న్యాయస్థానాలు నేరుగా జోక్యం చేసుకుని నిర్ణయాత్మక తీర్పులు ఇవ్వడం తెలంగాణలో కొత్త రాజ్యాంగ పూర్వాపరాలకు నాంది పలుకుతోంది. స్పీకర్ నిర్ణయాల జాప్యాన్ని దాటి న్యాయవ్యవస్థ స్పందించడం మొదలైతే, పార్టీ మారిన మిగతా ఎమ్మెల్యేలందరిపై ఈ వేటు క్రమంగా పడే ప్రమాదం ఉంది. ఇది ఏకకాలంలో పలు నియోజకవర్గాల్లో ఉప ఎన్నికల అనివార్యతను తెచ్చిపెడుతుంది.కడియం వ్యక్తిగత రాజకీయ కోణంలో పరిశీలిస్తే, దానం నాగేందర్ కంటే కడియం భిన్నమైన వ్యూహాత్మక పట్టులో ఉన్నారు. తన కుమార్తె కావ్యను వరంగల్ ఎంపీగా గెలిపించుకోవడం ద్వారా ఆయన కుటుంబానికి వచ్చే ఐదేళ్లపాటు సురక్షితమైన పార్లమెంటరీ అధికారం లభించింది. శాసనసభ సభ్యత్వం కోల్పోయినా ఆయన రాజకీయ ప్రాధాన్యం పూర్తిగా క్షీణించదు. ఒకవేళ ఉప ఎన్నిక వస్తే, దళితుడిపై కుట్ర అనే రాజకీయ సెంటిమెంట్‌ను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడం ద్వారా తిరిగి తన స్థానాన్ని నిలబెట్టుకోవడానికి ఆయన గట్టి వ్యూహం రచించగలరు.
బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీల భవిష్యత్ సమరానికి స్టేషన్ ఘన్‌పూర్ ప్రధాన కేంద్రం కానుంది. ఉప ఎన్నికల్లో వరుస ఓటములతో సతమతమవుతున్న బీఆర్‌ఎస్‌కు ఇది పునరుజ్జీవనం పొందే అవకాశాన్ని ఇస్తుంది. ఫిరాయింపులను ప్రజలు సమర్థించరనే బలమైన సందేశం ఇచ్చేందుకు బీఆర్‌ఎస్ తన పూర్తి సర్వశక్తులనూ ఒడ్డాల్సి ఉంటుంది. అదే సమయంలో, స్థానికంగా మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య వర్గంతో ఉన్న రాజకీయ వైరుధ్యాలను కడియం ఎలా అధిగమిస్తారనేది గమనించదగ్గ అంశం.మొత్తంగా, కడియంపై అనర్హత వేటు పడితే అది కేవలం స్టేషన్ ఘన్‌పూర్‌తో ముగియదు. అది మిగతా ఫిరాయింపు నేతలకు గండంగా మారి, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వానికి మినీ-సాధారణ ఎన్నికల వంటి భారీ రాజకీయ సవాలును విసిరే దిశగా సాగే అవకాశం ఉంది.

# రంగారెడ్డి జిల్లాలో నేడు ఆయిల్‌పామ్ తొలి పంట కోత మహోత్సవం

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఆయిల్‌పామ్ సాగు విస్తరణ కార్యక్రమంలో భాగంగా రంగారెడ్డి జిల్లాలో సరికొత్త అధ్యాయం ప్రారంభం కానుంది. జిల్లా చరిత్రలోనే మొట్టమొదటిసారిగా ఆయిల్‌పామ్ తొలి పంట కోత మహోత్సవాన్ని మంగళవారం (సెప్టెంబర్ 22న) కేశంపేట మండలం అల్వాల గ్రామంలో ఘనంగా నిర్వహించనున్నారు. గ్రామానికి చెందిన ప్రగతిశీల రైతు భుజంగ రెడ్డి తన 6.5 ఎకరాల వ్యవసాయ భూమిలో 2023 అక్టోబర్ 26న నాటిన 371 ఆయిల్‌పామ్ మొక్కలు ప్రస్తుతం చేతికి వచ్చి తొలి దిగుబడికి సిద్ధమయ్యాయి. ఈ తోట నుంచి మొదటి విడతగా సుమారు ఒక టన్ను వరకు దిగుబడి లభించే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.రైతులకు దీర్ఘకాలికంగా స్థిరమైన, లాభదాయక ఆదాయాన్ని అందించే ఉద్దేశంతో జిల్లా ఉద్యాన శాఖ విస్తృత చర్యలు చేపడుతోంది. ఈ క్రమంలో జిల్లాలో ఇప్పటివరకు మొత్తం 4,531 ఎకరాల్లో ఆయిల్‌పామ్ తోటలు విస్తరించాయి.ముఖ్యంగా 2025--26 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 2,300 ఎకరాల లక్ష్యాన్ని అధిగమిస్తూ, ఇప్పటికే 829 మంది రైతులు ఏకంగా 2,671 ఎకరాల్లో సాగు చేసేందుకు తమ పేర్లను నమోదు చేసుకుని విశేష ఆసక్తి కనబరుస్తున్నారు.అల్వాల గ్రామంలోని భుజంగ రెడ్డి తోటలో జరగనున్న ఈ పంట కోత మహోత్సవ కార్యక్రమానికి షాద్‌నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్, రాష్ట్ర ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ భాషా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఉద్యాన మరియు పట్టు పరిశ్రమల అధికారి సురేష్ ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు. వీరితో పాటు వివిధ శాఖల జిల్లా ఉన్నతాధికారులు, వాల్యూ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని రైతులతో నేరుగా ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ చారిత్రాత్మక కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని జిల్లా ఉద్యాన శాఖ కోరింది.

PRGI NO: TGTEL/25/A5514
అర్జున్ సమాచారం
www.arjunsamaachaaram.in
తెలుగు దినపత్రిక

సినిమా
CINEMA



# ఒకేచోట చేరిన అక్కినేని ఫ్యామిలీ..

అక్కినేని కుటుంబం తాజాగా ఒకే వేదికపైకి చేరి సందడి చేసింది. లెజెండరీ నటుడు, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్నార్) జయంతి సందర్భంగా కుటుంబ సభ్యులంతా ఒక్కచోట కలుసుకున్నట్లు తెలుస్తుంది. ఇందుకు సంబంధించిన ఫొటోను అక్కినేని నాగార్జున సోషల్ మీడియా వేదికగా పంచుకున్నాడు. ప్రస్తుతం ఈ ఫొటో విపరీతంగా వైరల్ అవుతుంది.సినీ ఇండస్ట్రీలో ప్రత్యేక గుర్తింపు ఉన్న అక్కినేని కుటుంబం, ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఇలాంటి ప్రత్యేక సందర్భాలలో మాత్రం అందరూ కలిసి వేడుకలను జరుపుకోవడం ఎప్పుడూ విశేషమే. ఈ సమావేశంలో అక్కినేని నాగార్జునతో పాటు కుటుంబంలోని ఇతర ప్రముఖ సభ్యులు కూడా పాల్గొని, ఏఎన్ఆర్ జ్ఞాపకాలను నెమరువేసుకున్నట్లు తెలుస్తోంది. దిగ్గజ నటుడి జయంతిని పురస్కరించుకుని కుటుంబ సభ్యులందరూ కలిసి ఆత్మీయంగా గడపడం, ఆయనకు ఘన నివాళులు అర్పించడం పట్ల అభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# ఫోన్లు పక్కనపెట్టి మాట్లాడుకోండి.. బంధాలపై కాజల్ అగర్వాల్ ఆసక్తికర వ్యాఖ్యలు

నేటి డిజిటల్ యుగంలో సోషల్ మీడియా, స్మార్ట్‌ఫోన్ల ప్రభావం మనుషుల మధ్య బంధాలపై కూడా పడుతోందని నటి కాజల్ అగర్వాల్ అభిప్రాయపడింది. ముఖ్యంగా భార్యాభర్తలు ఒకరితో ఒకరు మాట్లాడుకునేందుకు కూడా తగినంత సమయం కేటాయించకపోవడం ఆందోళన కలిగించే విషయమని ఆమె పేర్కొంది. కలిసి బయటకు వెళ్లిన సమయంలోనూ ఫోన్లలో మునిగిపోవడం వల్ల బంధాల్లో కమ్యూనికేషన్ తగ్గిపోతోందని చెప్పింది. కాజల్ అగర్వాల్ తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలను కూడా ఈ సందర్భంగా పంచుకుంది. తన భర్త గౌతమ్ కిచ్లూతో కలిసి ప్రతి వారం కనీసం ఒకరోజు డిన్నర్‌కు బయటకు వెళ్తామని ఆమె తెలిపింది. ఆ సమయంలో ఇద్దరం ఫోన్లను పక్కన పెట్టి కేవలం ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి, కలిసి సమయం గడపడానికి ప్రాధాన్యత ఇస్తామని చెప్పింది. ప్రస్తుతం చాలా మంది జంటలు కలిసి ఉన్నప్పటికీ ఒకరితో ఒకరు మాట్లాడుకోవడానికి సమయం కేటాయించడం లేదని కాజల్ పేర్కొంది. డిన్నర్ డేట్‌కు వెళ్లినా చేతిలో ఫోన్ పట్టుకుని సోషల్ మీడియా చూస్తూ ఉండటం వల్ల పక్కనే ఉన్న వ్యక్తితోనే దూరం పెరుగుతోందని ఆమె అభిప్రాయపడింది. భార్యాభర్తల మధ్య మంచి అనుబంధం కొనసాగాలంటే ఒకరి అభిప్రాయాలను మరొకరు వినడం, మాట్లాడుకోవడం చాలా ముఖ్యమని కాజల్ సూచించింది. ఎంత బిజీగా ఉన్నప్పటికీ భాగస్వామితో కొంత సమయం గడపడం, తమ ఆలోచనలు, అనుభవాలను పంచుకోవడం అవసరమని చెప్పింది. తన వివాహ బంధంలో తాము పాటిస్తున్న ఈ విధానం గురించి చెబుతూ.. వారానికి ఒకరోజు ఫోన్‌లకు దూరంగా కలిసి సమయం గడపడం తమకు ఉపయోగపడుతోందని కాజల్ వెల్లడించింది. డిజిటల్ ప్రపంచంలో నిరంతరం గడపడం కంటే నిజ జీవితంలో మన చుట్టూ ఉన్న వ్యక్తులతో మాట్లాడటం, వారి మాటలు వినడం ముఖ్యమనే సందేశాన్ని ఆమె ఇచ్చింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా స్క్రీన్..

హైదరాబాద్‌లో చిరంజీవి, ఏషియన్ సునీల్ భారీ ప్రాజెక్ట్!
చలనచిత్ర రంగంలో సరికొత్త రికార్డులకు వేదికవుతున్న హైదరాబాద్ కీర్తి కిరీటంలో మరో మైలురాయి చేరనుంది. టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి, ప్రముఖ డిస్ట్రిబ్యూటర్, నిర్మాత ఏషియన్ సునీల్ కలిసి ప్రపంచ స్థాయి హంగులతో ఒక భారీ సినిమా స్క్రీన్‌ను హైదరాబాద్‌లో నిర్మిస్తున్నట్లు తెలుస్తుంది. ఇక ప్రారంభమైన వెంటనే ఇది ప్రపంచంలోనే అతిపెద్ద సినిమా స్క్రీన్లలో ఒకటిగా నిలవబోతుండటం విశేషం.కొత్త సినిమాలు చూడండితెలుగు సినిమా ప్రేక్షకులకు సరికొత్త విజువల్ వండర్‌ను అందించాలనే ఉద్దేశంతో మెగాస్టార్ చిరంజీవి మరియు ఏషియన్ సునీల్ ఈ భారీ ప్రాజెక్ట్‌ను పట్టాలెక్కించబోతున్నారు. ఈ స్క్రీన్ కచ్చితమైన కొలతలు, నిర్మాణ శైలి మరియు అధికారిక ప్రారంభోత్సర తేదీ ఎప్పుడెప్పుడా అని టాలీవుడ్ వర్గాలతో పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. త్వరలోనే దీనికి సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడికానున్నాయి







# ఆ హీరోయిన్‌కి ఉదయభాను డబ్బింగ్..

తెలుగు సినీ పరిశ్రమలో ఇతర భాషల కథానాయికలకు మన తెలుగు నటీమణులు, యాంకర్లు, గాయకులు డబ్బింగ్ చెప్పడం సాధారణమే. అయితే కొన్ని సందర్భాల్లో తాము డబ్బింగ్ చెప్పిన విషయం కూడా ప్రేక్షకులకు తెలియకుండా పోతుంది. తాజాగా సీనియర్ యాంకర్, నటి ఉదయభాను తనకు సంబంధించిన అలాంటి ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించింది. ఒకప్పుడు టాలీవుడ్‌లో స్టార్ యాంకర్‌గా మంచి గుర్తింపు తెచ్చుకున్న ఉదయభాను.. యాంకరింగ్‌తో పాటు నటిగా కూడా పలు సినిమాల్లో కనిపించింది. ఆ తర్వాత వివాహం, పిల్లల కారణంగా కొంతకాలం కెరీర్‌కు దూరంగా ఉంది. ప్రస్తుతం మళ్లీ నటిగా రీఎంట్రీ ఇచ్చిన ఆమె.. మరోవైపు నిర్మాతగానూ వ్యవహరిస్తోంది. తాను నిర్మించిన 'పంచనామా' సిరీస్ ప్రమోషన్స్‌లో భాగంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన డబ్బింగ్ కెరీర్‌కు సంబంధించిన ఆసక్తికర విషయాలను వెల్లడించింది.



# 'జైలర్ 2'లో బాలీవుడ్ బ్యూటీ విద్యాబాలన్.. 'కాంత'గా మాస్ ఎంట్రీ!

సూపర్‌స్టార్ రజనీకాంత్, టాలెంటెడ్ దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ సీక్వెల్ 'జైలర్ 2' నుంచి మేకర్స్ అదిరిపోయే అప్‌డేట్ ఇచ్చారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ పాన్–ఇండియా చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు ఉండగా, తాజాగా విడుదలైన ఒక క్యారెక్టర్ గ్లింప్స్ వీడియో సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రంలో ప్రముఖ నటి విద్యాబాలన్ అత్యంత శక్తిమంతమైన 'కాంత' అనే పాత్రలో నటిస్తున్నట్లు అధికారికంగా ప్రకటించారు. విడుదలైన ఆమె ఫస్ట్ లుక్ టీజర్‌లో విద్యాబాలన్ స్క్రీన్ ప్రెజెన్స్ చాలా స్టైలిష్‌గా ఉంది. నీలిరంగు చీర, నలుపు రంగు జాకెట్‌లో మెట్లపై నుంచి ఆమె నడుచుకుంటూ వచ్చిన తీరు, గంభీరమైన లుక్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.చివర్లో ఆమె చెప్పిన పదునైన డైలాగ్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది. అనిరుధ్ రవిచందర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ఈ టీజర్‌ను మరో స్థాయికి తీసుకెళ్లింది. కేవలం గ్లామర్ పాత్ర కాకుండా, కథను మలుపు తిప్పే ఒక పవర్‌ఫుల్ మరియు మాస్ పాత్రలో విద్యాబాలన్ కనిపించబోతున్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా 'పోషణ మాస' కార్యక్రమం



రాయికల్ పట్టణంలోని రాయికల్ 02 మినీ అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాస కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు మచ్చ శేఖర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్తలు చిన్నారుల శారీరక,మానసిక ఎదుగుదలకు పోషకాహారం ఎంతో అవసరమని తెలిపారు. గర్భిణులు,బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు సరైన ఆహార అలవాట్లపై అవగాహన కల్పించారు. రోజువారీ ఆహారంలో ఆకుకూరలు,కూరగాయలు,పండ్లు,పాలు,గుడ్లు వంటి సమతుల్య ఆహారాన్ని (బ్యాలెన్స్‌డ్ డైట్) క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు. రక్తహీనత బారిన పడకుండా ఉండటానికి ఐరన్, క్యాల్షియం కలిగిన పదార్థాలను తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా,వర్షాకాలం దృష్ట్యా పరిసరాల పరిశుభ్రత మరియు వ్యక్తిగత పరిశుభ్రత ఎంతగానో ముఖ్యమని,చేతులను శుభ్రంగా కడుక్కోవడం,కాచి చల్లార్చిన నీటిని తాగడం ద్వారా రోగాల బారిన పడకుండా ఉండవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఉమారాణి,అంగన్వాడీ టీచర్ పుష్పలత,బైరి ఉమారాణి,ఏఎన్ఎం ఫాతిమా,ఆశా కార్యకర్తలు సరిత,విజయలక్ష్మి,గర్భిణులు,బాలింతలు మరియు పిల్లల తల్లులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



తెలంగాణ ఉద్యమ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ వర్ధంతిని పురస్కరించుకొని రాయికల్‌లో పద్మశాలీలు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికిపూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటాన్ని, ప్రజాసేవకు అంకితమైన ఆయన జీవితాన్ని నాయకులు, ప్రజలు స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని వక్తలు పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడిన ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు బోగ రాజేశం,యువజన సంఘ అధ్యక్షులు సామల్ల సతీష్ అష్టమవాడ పెద్దలు, యువజన సంఘ కార్యవర్గం, చేనేత కార్మికులు, అభిమానులు తదితరులు పాల్గొని కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళులు అర్పించారు.

# ఏఎస్సై గా ఉద్యోగన్నతి పొందిన పోలీస్ అధికారులను అభినందించిన సీపీ



వివిధ పోలీస్ స్టేషన్ లలో హెడ్ కానిస్టేబుల్ గా నిరంతరంగా సేవలందించి ఏఎస్సై (అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్) గా ఉద్యోగన్నతి పొందిన (11) పోలీస్ అధికారులు వా.సి.జలీల్, జె.రవి, వా.ఎ.ఖాసిం అలీ, కె.వెంకటేశ్వర రావు, కె.చెన్నారావు, ఎస్.శ్రీనివాసరావు, బి.పిచ్చయ్య, జి.హరి, ఎస్.వెంకట కోటిరెడ్డి, ఆర్.కాళహస్తి, బి.పెద రాజేందర్ లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పదోన్నతి చిహ్నాన్ని అలంకరించి, అభినందనలు తెలియజేశారు. పదోన్నతి పొందిన వారు భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లా కు బదిలీపై వెళ్ళనున్నారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ రామానుజం, అసోసియేషన్ అధ్యక్షుడు హేమనాద్ పాల్గొన్నారు.

# "ఎర్రబోడులో" మహా అన్నదాన కార్యక్రమం..

సింగరేణి మండలం ఎర్రబోడు గ్రామ శ్రీ గణేష్ ఉత్సవ పెద్దల కమిటీ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గత అనేక సంవత్సరాల నుండి జరుగుతున్న శ్రీ గణేష్ ఉత్సవ సంబరాలు ఈ ఏడాది అంబరాన్ని అంటుతున్నాయి.. సోమవారం సాయంత్రం జరిగిన అన్నదాన కార్యక్రమంలో 600 కు పైగా భక్తులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు అడప పుల్లారావు, కడియాల రాజు, వజ్జా రామారావు,పండగ కొండయ్య,,పాకాల పాటి తిరుపతయ్య, కురసం సత్యనారాయణ, కడియాల సుధాకర్, కురసం శ్రీను,కాటేపల్లి నవీన్,కొండ జ్యోతి బాస్, సామ్రాట్,కనికరపు నాగయ్య,కురసం సత్యనారాయణ, మహిళలు భోజడ్ల చిట్టెమ్మ, అనిచిన్ని చిట్టెమ్మ, దమ్మాలపాటి సుజాత, మోకాళ్ళ కౌసల్య, పూణెం చిట్టెమ్మ, సుంకర సాయమ్మ, యువతి యువకులు తదితరులు పాల్గొని ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించి గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తులకి సేవ చేయటం ఎంతో ఆనందంగా ఉందని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.



# అక్టోబర్‌లోగా యాతాలకుంట టన్నెల్ పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు: మంత్రి తుమ్మల

**సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి జలాలు అందించడమే లక్ష్యం**

**25 రోజుల్లో టన్నెల్ పనులు పూర్తి చేయాలి: అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం**

**ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు.. పంటలను కాపాడేందుకు గోదావరి జలాల వినియోగం**

**కమలాపురం పంప్‌హౌస్ నుంచి అన్నదైవం ప్రాజెక్టుకు నీటి విడుదల**

**కుమ్మరిపాడులో హై లెవల్ బ్రిడ్జి, బీటీ రోడ్డు ప్రారంభం**





సీతారామ ప్రాజెక్టు ద్వారా సత్తుపల్లి ట్రంక్‌కు గోదావరి జలాలను అందించి రైతులకు సాగునీటి భరోసా కల్పించేందుకు పనులను వేగవంతం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. సత్తుపల్లి మండలం యాతాలకుంట వద్ద సీతారామ ప్రాజెక్టు టన్నెల్ పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి పరిశీలించారు. యాతాలకుంట టన్నెల్‌లో జరుగుతున్న పనులను పరిశీలించిన మంత్రి, టన్నెల్ నిర్మాణ పనుల పురోగతిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టన్నెల్ కింది భాగంలో ఉన్న ఖాళీలను కాంక్రీట్‌తో పటిష్టంగా నింపాలని, గ్రౌటింగ్, ప్యాకింగ్, కాంక్రీట్ పనులను సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని సూచించారు. టన్నెల్ పనుల్లో నాణ్యత, భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఎలాంటి జాప్యానికి తావులేకుండా పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. టన్నెల్‌కు సంబంధించిన మిగిలిన పనులను 25 రోజుల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని అధికారులు మంత్రికి వివరించారు. అక్టోబర్ నెలలో టర్నల్ పనులను పూర్తి చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని మంత్రి అధికారులను ఆదేశించారు. టన్నెల్ లైనింగ్, కెనాల్ లైనింగ్, రోడ్ క్రాసింగ్స్ తదితర మిగిలిన పనులను సమన్వయంతో వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యాన పంటల సాగుతో రైతులకు అధిక ఆదాయం

**ప్రభుత్వ రాయితీలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి**

**జిల్లా ఉద్యాన శాఖ అధికారి సోమేశ్వరరావు**

ఉద్యాన పంటల సాగు ద్వారా రైతులు అధిక ఆదాయం పొందడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న వివిధ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమల శాఖ అధికారి సోమేశ్వరరావు సూచించారు. సోమవారం అందోల్ మండలం నేరడిగుంట గ్రామంలో నిమ్మ, జామ,



కూరగాయలు, పూల తోటలను ఆయన సందర్శించి రైతులతో మాట్లాడారు. ఉద్యానవన పంటల సాగులో పాటించాల్సిన మెళకువలు, పంటల యాజమాన్య పద్ధతులు, దిగుబడి పెంపునకు తీసుకోవాల్సిన చర్యలపై రైతులకు తగిన సలహాలు, సూచనలు అందించారు. సమీకృత ఉద్యాన అభివృద్ధి మిషన్‌లో భాగంగా రైతు స్వర్ణలత నిర్మించుకున్న ప్యాక్‌హౌస్‌ను జిల్లా ఉద్యాన శాఖ అధికారి పరిశీలించారు. ప్యాక్‌హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.40 లక్షల వరకు రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా రైతు వెంకటేశం ఏర్పాటు చేసుకున్న ఫార్మ్ పాండ్‌ను పరిశీలించారు. 20 మీటర్ల పొడవు, 20 మీటర్ల వెడల్పు, 3 మీటర్ల లోతు కలిగిన ఫార్మ్ పాండ్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.90 వేల వరకు రాయితీ అందిస్తున్నట్లు వివరించారు. కొత్తగా పూల తోటలు సాగు చేస్తున్న రైతులకు కూడా ప్రభుత్వం ఎకరాకు రూ.8 వేల రాయితీ అందిస్తున్నట్లు తెలిపారు. ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగం చేసుకొని తమ ఆదాయాన్ని పెంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి సమత, హెచ్ ఈఓ సంగయ్య స్వామి, రైతులు వెంకటేశం, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

# దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలకు దాతల చేయూత



దర్గపల్లి గ్రామంలోని యం పి యు పి స్ దర్గపల్లి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సౌకర్యార్థం పలువురు దాతలు అందించిన వివిధ సామగ్రిని పాఠశాలకు అందజేశారు. మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను, ఎడ్ల సోమిరెడ్డి పాఠశాల వంటగదికి రేకులను, పుల్లూరు వెంకటేశం విద్యార్థులకు ఐడీ కార్డులు, బెల్టులను, మేదిని మహేందర్ రెడ్డి వాటర్ ప్యూరిఫైయర్ ను, ఫ్యాన్లను, పదిరే నరసింహారెడ్డి, అందజేశారు. ఈ సందర్భంగాఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు క్రీడా దుస్తులు అందించడం ఆనందంగా ఉందని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. మాజీ ఏఎంసి చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించేందుకు సహకరించడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని సూచించారు. యం ఈ ఓ దేశిరెడ్డి మాట్లాడుతూ, గత సంవత్సరం కేవలం 10 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో ఈ సంవత్సరం 43 మంది విద్యార్థులు చేరడం ఎంతో అభినందనీయమన్నారు. విద్యార్థుల సంఖ్య పెరగడానికి కృషి చేసిన సర్పంచ్, పాలకవర్గం, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సర్పంచ్ పెంబర్ల శైలజ రమేష్ మాట్లాడుతూ దర్గపల్లి ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారంకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన మౌలిక వసతులుకల్పించేందుకుగ్రామపంచాయతీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకు విలువైన సహకారం అందించిన దాతలను యం ఈ ఓ దేశిరెడ్డి, సర్పంచ్ పెంబర్లశైలజరమేష్,ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి, ఘనంగా సన్మానించారు. విద్యార్థుల విద్యాభివృద్ధి, పాఠశాలలో మెరుగైన వసతుల కల్పనకు దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని వారుపేర్కొన్నారు. ఈకార్యక్రమంలోఉపాధ్యాయులు యాదవ రెడ్డి, నాగలక్ష్మి, పరమేశ్వరి, కార్యదర్శి ఆంజనేయులు, ఉపసర్పంచ్ రవి, వార్డు సభ్యులు నరసింహారెడ్డి,అనురాధశ్రీనివాస్,విజయనారాయణరెడ్డి, గొడుగు ప్రసాద్, లావణ్య మల్లేశం, నవీన్ రెడ్డి, కొల్ల నరేందర్ రెడ్డి, జీల శ్రీనివాస్, విద్యార్థులు, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ అధికారుల రికార్డుల మాయాజాలం



సిద్దిపేట జిల్లా రెవెన్యూ అధికారుల రికార్డుల మాయాజాలం, వారు సమర్పించిన నివేదికల్లోని అబద్ధాల పుట్ట సాక్ష్యాధారాలతో సహా బట్టబయలైంది. చిన్నకోడూరు మండలం మెడిపల్లి గ్రామంలోని ముఖిస పాపిరెడ్డి మరియు సత్తనారాయణ రెడ్డికి సంబంధించిన వివాదాస్పద ప్రభుత్వ సర్వే నంబర్లు 11, 76, 96, 97 భూములపై సిద్దిపేట ఆర్‌డీఓ కార్యాలయం సమర్పించిన నివేదిక పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడుకున్నదని అన్నారు సోమవారం సిద్దిపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో బాధితుడు నేరుగా జిల్లా కలెక్టర్‌ను కలిసి, ఆర్టీఐ సర్టిఫైడ్ కాపీలతో అధికారుల ఘోర తప్పిదాలను నిరూపించడం జిల్లావ్యాప్తంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. విచారణలో తేలిన షాకింగ్ నిజాలుఎమ్మార్వో ఆఫీసులో అసలు ఫైళ్లే లేవు చిన్నకోడూరు ఎమ్మార్వో కార్యాలయంలో ఈ భూముల ఎన్‌ఓసీ కి సంబంధించిన ఎలాంటి రికార్డులు లేదా అసలు ఫైళ్లే లేవని సమాచార హక్కు చట్టం ద్వారా తీసుకున్న అధికారిక కాపీల ద్వారా రుజువైంది. అసలు కార్యాలయంలో ఫైలే లేనప్పుడు, ఆర్‌డీఓ ఏ రికార్డులను పరిశీలించి కలెక్టర్‌కు నివేదిక ఇచ్చారో అర్థం కావడం లేదని బాధితుడు ఆరోపించారు. మోటార్ అర్జినే ల్యాండ్ ప్రొసీడింగ్స్ ఆర్‌డీఓ కార్యాలయం నుండి తీసుకున్న రికార్డులను పరిశీలించగా, నివేదికలో చూపిన డీఆర్ నంబర్లు పూర్తిగా వేరే మండలానికి చెందినవిగా తేలింది. మరీ ఘోరంగా, అధికారులు కలెక్టర్‌కు పంపిన ప్రతిపాదనల్లో రావురుకుల గ్రామానికి చెందిన కుంభం రాజి రెడ్డి' అనే వ్యక్తి తన బావి మోటార్ కనెక్షన్ గురించి ఇచ్చుకున్న అర్జీ సమాచారం ఉండడం గమనార్హం. ఒక సాదాసీదా మోటార్ అర్జీ నంబర్లను తీసుకొచ్చి, ఇక్కడ మెడిపల్లి భూముల మినహాయింపు ప్రొసీడింగ్స్‌గా అధికారులు చూపించారు. రిఫరెన్స్ లేఖ జ/805/2017 లో రికార్డుల తారుమారు: కలెక్టర్‌కు ఆర్‌డీఓ పంపిన ప్రొసీడింగ్ ప్రపోజల్స్ రిఫరెన్స్ లేఖ నెం. జ/805/2017 లో పూర్తిగా వేరే గ్రామానికి సంబంధించిన సమాచారాన్ని చొప్పించి, ఉన్నతాధికారులను సైతం తప్పుదోవ పట్టించేలా తప్పుడు నివేదికను సృష్టించారు.

**సమగ్ర విచారణకు డిమాండ్**

ఎలాంటి క్షేత్రస్థాయి విచారణ చేపట్టకుండా, ఆఫీసులో అసలు ఫైళ్లే లేకుండా, వేరే మండలం మోటార్ అర్జీల నంబర్లను వాడుతూ కలెక్టర్ గారిని సైతం తప్పుదోవ పట్టించిన సిద్దిపేట ఆర్‌డీఓ పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదుదారుడు డిమాండ్ చేశారు. ఈ భూములపై నిష్పక్షపాతంగా మరో ఉన్నతాధికారితో సమగ్ర విచారణ రీ ఎంక్వయిరీ జరిపించి తమకు న్యాయం చేయాలని కలెక్టర్‌కు సమర్పించిన అర్జీలో కోరారు.

# వీణవంక మండల స్థాయి సమీక్ష సమావేశం..

వీణవంక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. జిల్లా స్పెషల్ ఆఫీసర్ సల్మాన్ రాజ్ అధ్యక్షన జరిగింది. ఈ




సమావేశంలో 45 రోజుల అభివృద్ధి కార్యక్రమల గురించి అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కొండపాక సర్పంచ్ దాట్ల వీరస్వామి మాట్లాడుతూ ఇసుక లారీల వల్ల దుమ్ము లేస్తూ ప్రజలు అరిగోస పడుతున్నారని రోడ్డుపై గుంతలు ఏర్పడి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని అధికారులను నిలదీశారు..

Printed, Published and Owned by LINGAM RAJAIAH, and Printed at Vijaya Lakshmi Printing Press , H.No.12-180, Gouthaminagar,Mancheria, Mancherial Telangana-504208, and Published at H.No.12-180, Gouthami-nagar,Mancheria,Mancherial Telangana-504208. Editor: LINGAM RAJAIAH. PRGI. No. TGTEL/25/A5314, lingamrajaiahmncl@gmail.com,8121319896.